

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 13 జనవరి 2026 పేజీలు 8


# జిల్లాలను కుదిస్తే అగ్నిగుండమే

- ప్రాజెక్టులను పడకేసింది కాంగ్రెసే
- మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి
- మహబూబ్‌నగర్ సభలో కెటిఆర్ ధ్వజం







**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** ప్రజల పరిపాలన సౌలభ్యం కోసం టిఆర్‌యస్ ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు తీసుకొస్తే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు విరుద్దంగా జిల్లాలను కుదిచ్చే పరిస్థితి తీసుకొచ్చిందని, జిల్లాలను తీసివేస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని టిఆర్‌యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కె.తారకరామా రావు హెచ్చరించారు. చిన్న జిల్లాల వల్లపరిపాలన మెరు గైతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలను తీసివేసే చర్యలు చేపట్టబోతుండడం శోచనియ మాన్నారు. ఇదే జరిగితే టిఆర్‌యస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించా రు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని యంబిసి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పం చులను పార్టీ తరపున సన్మానించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని టిఆర్‌యస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సభకు టిఆర్‌యస్ జిల్లా అధ్యక్షుడు జడ్చ ర్ల మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి యస్.నిరంజన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రాంమోహన్ రెడ్డి, మర్రిజనార్ధన్ రెడ్డి,పట్నం నరేందర్‌రెడ్డి, యస్. రాజేందర్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ జరుగబోయే మున్సిపాల్ ఎన్నికల్లో టిఆర్‌యస్ సత్తా చాటాలని పిలుపుని చ్చారు. వనపర్తి, గద్వాల, నారాయణపేట వంటి జిల్లాలను తీసివేస్తే ప్రజా ఉద్యమం తప్పదు అని హెచ్చరించారు. ఈ విషయంలో అగ్గి పుట్టించే బాద్యత తమ పార్టీదే అన్నారు.

**420 హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి**

రెండేళ్ళ పాలనలో జిల్లాకు చేసిందేమి లేదు అని విమర్శించారు. 14 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే ఉద్దేశ్యంతో 30 వేల కోట్ల రూపాయాలు ఖర్చుచేసి, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకా న్ని గత ప్రభుత్వ హయాంలో చేపట్టడం జరిగింది అన్నారు. ఇందులో భాగం గా నార్లపూర్, ఎదుల, కరివేన, ఉదండాపూర్, రిజర్వాయర్లు నిర్మాణం జరిగిం దన్నారు. 2023 సంవత్సరంలో కెసిఆర్ సిఎం హెూదాలో నార్లపూర్ వద్ద ఈ ప్రాజెక్టును ప్రారంభించి రన్నింగ్ ప్రాజెక్టుగా మార్చారు అన్నారు.

మిగతా 2లో

## యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల నిర్మాణాలను వేగవంతం చేయాలి

### - ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలను వేగవంతం చేసేలా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటాం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలంగాణ విద్యార్థులను ప్రపంచ మేటీ విద్యార్థుల ను తయారు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా విద్యా సంస్థల ఏర్పాటు చేయడం జరుగుతుందని, నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలెక్టర్ల ను అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదు సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్రంలో అధికారులు గణపత్ రెడ్డి తో కలిసి జిల్లాల కలెక్టర్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థల సేకరణ నిర్మాణాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల క్రింద ప్రభుత్వం పాఠశాలలను మంజూరు చేసిందని, వాటి అన్నిటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎక్కడైనా స్థల సేకరణలో ఇబ్బందులు ఉంటే కలెక్టర్లు వెంటనే పరిష్కరించి వాటిని నిర్మాణ సంస్థలకు అందజేయాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట నియోజకవర్గం మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలకు కావలసిన స్థల సేకరణను పూర్తిచేసి నిర్మాణ సంస్థలకు అప్పగించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన పాఠశాల జట్రపోల్‌లో నిర్మాణ దిశలో కొనసాగుతుందని, నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్

మిగతా 2లో

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఇంటర్మీడియట్ ప్రాక్టిల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించాలని షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయానికి నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య మాట్లాడుతూ పరీక్షల వివరాలను వెల్లడించారు.ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 21వ తేది వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి ప్రాక్టికల్ పరీక్షలకు 5639 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు.వారిలో ఇంటర్మీడియట్ జనరల్ ద్వితీయ సంవత్సరం 3360 మంది విద్యార్థులు, ఒకేషనల్ మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2279 పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 29 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల అనంతరం ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు మొదలై మార్చి 18వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలను కుదిస్తే అగ్నిగుండమే

(మొదటి పేజీ తరువాయి)

90 శాతం పనులు అప్పుడే పూర్తి అయ్యాయి అని తెలిపారు. కేవలం కాలవలు పూర్తి చేయాల్సిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తున్న చేసింది ఏమిలేదు అని మండిపడ్డారు. కెసిఆర్‌కు పేరు వస్తుందనే కారణంగా పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని మూలన పడేశారు. ఆంధ్రపా లకులకు ఊడిగం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతుంద న్నారు. ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ వస్తున్నాడు అని ఏం ముఖం పెట్టుకొని వస్తున్నారు అని ఆయన ప్రశ్నించారు. ఐటి హబ్‌గా మార్చేందుకు జిల్లాలో టిఆర్‌యస్ పాలనలో 14 పరిశ్రమలు వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలు పరారయ్యారు అని ఆయన విమర్శించారు. తమ వద్ద డబ్బులే లేవు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అంటుండగా, ఆంధ్ర కాంట్రాక్టర్లకు పెద్ద పీటం వేస్తున్నారు అని జడ్చర్ల ఎమ్మెల్యే అనురూద్ రెడ్డి చెప్పుతుండడం మరోప్రక్క మంత్రి జూపల్లి కృష్ణారావు రాబోయే ఎన్నికల్లో నేను వస్తానో లేదో తెలియదు అని చెప్పడం చూస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు ఏపాటిదో తెలుసుకోవచ్చు అని ఆయన విమర్శించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 నగదు ఏమైంది అని ప్రశ్నించారు. అదే విధంగా తులం బంగారం, రైతుబంధు ఎక్కడ ఉందని ఆయన అన్నారు.

## యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల నిర్మాణాలను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలకు తూడుకుర్తి గ్రామంలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ఉప్పునుంతల మండలంలో స్థలానికి కేటాయించడం జరిగిందని పనులు ఇంకా మొదలు కాలేదని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. పనులు వేగవంతంగా నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి లబ్ధిదారులకు ప్రొసీడింగులను అందజేసిన సర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండల పరిధిలోని చిన్న వడ్డేమాన్ గ్రామములో సోమ వారం ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా ,గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల కుటుంబానికి ఉచిత విద్యుత్ ఇస్తున్ననందుకు కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో ఇంటింటికి జీరో బిల్లు పత్ర లను గ్రామ సర్పంచ్ వట్టెం.స్వప్న శివకుమార్ అందజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే నిరుపేదలకు సహాయం అందుతుందని ఆమె తెలిపారు గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు యూనిట్ల కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ వినోద్ అధ్యక్షుడు అమరేష్ ,యూత్ అధ్యక్షుడు ప్రిన్స్ ,శంకర్ ,అర్జున్ , బోరింగ్ శ్రీను,రాములు ,దయానంద్, రవీందర్, శ్రీనివాసులు, రాంచంద్రి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, డీఈఓ ప్రవీణ్ కుమార్, ఉద్యానవన శాఖ డి.డి వేణుగోపాల్, డీఆర్‌డీఓ నరసింహ, మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్, ఆర్ అండ్ బీ, హౌసింగ్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్ఫూర్తితో మెలగాలి : ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర సూర్యన్యూస్:** స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేవరకద్ర మండలం ,గోపన్ పల్లి గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్.వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత ,దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని తెలియజేసి, దేవరకద్ర నియోజకవర్గ యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో గోపన్ పల్లి సర్పంచ్ బాల్ రాజ్, సురేందర్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, రాంబాబు, బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# గోపన్‌పల్లిలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్







**దేవరకద్ర సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు సోమవారం నాడు భూమి పూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి.అదే విధంగా గృహ జ్యోతి భరోసా పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గోపన్ పల్లి గ్రామం అభివృద్ధి చెందడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమరి బాల్ రాజు, ఉపసర్పంచ్ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ దేవరకద్ర మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, పకిరన్న, యూత్ కాంగ్రెస్ దేవరకద్ర నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి బుచ్చన్న, వరుణ్ రెడ్డి ద్యావరి శ్రీనివాసులు మబ్బు వెంకట్ రాములు,గద్వాల్ బూరన్, వెంకటేష్, గాలేన్నగారి కృష్ణ రెడ్డి, ఉప్పరి బాబు,ఉప్పరి రాములు,టీవీ రాజు,ఎం.రాజు, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక స్థాయిలో 25 కోట్లతో మక్తల్ స్టేడియం



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ పాడి పశుసంవర్ధక డైరీ మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. మక్తల్ పట్టణంలో గ్రౌండ్ ఆవరణలో 25 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయబోతున్న అత్యాధునిక స్టేడియం రూపకల్పనకు వడివడిగా అడుగులు పడుతున్నాయి .సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ ఇంజనీరింగ్ విభాగం నుంచి అధికారులు, పంచాయతీ రాజ్ రెవిన్యూ విభాగాల డీఈలు, స్థానిక అధికారులతో కలిసి గ్రౌండ్ ఆవరణలో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి సకలహంగులతో చేపట్టనున్న స్టేడియం రూపకల్పనకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ఆలోచన మేరకు మక్తల్ స్టేడియంలో అన్ని రకాల విభాగాల క్రీడా సదుపాయాలు ఉండే దిశగా అత్యాధునిక స్థాయిలో రాబోయే తరాలకు సైతం అందుబాటులో ఉండే విధంగా స్టేడియం ఏర్పాటు చేయాలన్న మంత్రి శ్రీహరి కలకు.. అతి త్వరలోనే సాకారం కాబోతుందని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ తెలిపారు. సర్వేలో అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు అస్మొద్దీన్, బోయ నరసింహ, అధికారులు పంచాయతీరాజ్ డిఇ ఉపేందర్ రెడ్డి, ఏఈ అరుణ్ స్పోర్ట్స్ సర్వేయర్ సాయిరాం ,రెవెన్యూ సర్వే యర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# సి.యంకప్ పోటీలను విజయవంతం చేయాలి : కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** సి.యంకప్ క్రీడాపోటీలను విజయవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో సిఎం.కప్ పోటీల నిర్వహణ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), మండల విద్యాధికారులు (ఎంఈవోలు), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ)ల సమన్వయంతో గ్రామ, మండల, నియోజకవర్గ,జిల్లా స్థాయిలలో పోటీ లు నిర్వహించాలని ఆదేశించారు.ఈ పోటీల నిర్వహణకు గ్రామ,మండల,నియోజకవర్గ జిల్లా,రాష్ట్ర స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీలను ఈ నెల 17 నుండి ఫిబ్రవరి 23 వరకు గ్రామ నుండి రాష్ట్ర స్థాయి వరకు సి.ఎం.కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభానికి ముందు పాల్గొనే ప్రతి ఒక్క జట్లు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, వారి సంబంధిత విభాగాలలో తప్పనిసరిగా ఆన్‌లైన్ వెబ్సైట్ లో లో రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు.పి.ఈ.టి.లు,క్రీడా సంఘాలు, ఈ క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులను,యువత ను వెబ్ సైట్ లో నమోదు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పోటీలు నిర్వహించే ప్రతి క్రీడా స్థలంలో వైద్యఆరోగ్య శాఖ అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఫస్ట్‌ఎయిడ్‌కిట్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ మహిళా సమాఖ్య సంఘాలు అవసరం ఉన్న చోట స్థలం గుర్తించి గ్రామ పంచాయతీ తీర్మానం చేసి రేపటి లోగా ఎం.పి.డి. ఓ ల ద్వారా ప్రతిపాదనలు పంపాలనీ ఏ.పి.ఎం.లను ఆదేశించారు. ఇందుకు ప్రభుత్వం భవనం నిర్మాణంలో ఈ.జి.ఎస్ ద్వారా 10 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.వీటిని మార్చి 31 లోగా పూర్తి చేయాలని సూచించారు.మండల సమాఖ్య భవనాలు లేని చోట కూడా భవనం నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయనున్నట్లు, వెంటనే ప్రతి పాదనలు పంపాలని సూచించారు..ప్రతి మండలం లో ఒక 100 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం కు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా 30 లక్షలు రూ.లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఎం.పి.డి.ఓ ద్వారా గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. జిల్లాలో 139 పాఠశాలల్లో ఒక్కొక్క టాయిలెట్ కు 2 లక్షల రూలచొప్పున మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మండల విద్యాధికారులు, ఎం. పి.డి.ఓలు, సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ఫిబ్రవరి నెలాఖరు లోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 233 అంగన్వాడి కేంద్రాల్లో టాయిలెట్ లు కావాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారని, ఒక్కొక్క టాయిలెట్ కు 52 వేల రూ.లు వారం లోగా మంజూరు చేయనున్నట్లు తెలిపారు.వీటిని సి. డి.పి.ఓ.లు, సూపర్వైజర్ లు,ఎం.పి.డి.ఓ లు సమన్వయం తో ఫిబ్రవరి లోగా పూర్తి చేయాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు,రేపు అన్ని గ్రామాల్లో పారిశుధ్య డ్రైవ్ చేపట్టి డ్రైన్ లు పూడిక తీయడం,పరిశుభ్రం చేయడం ,చెత్త కుప్పలు,పిచ్చి మొక్కలు తొలగించాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,డి ఆర్.డి.ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా అభ్యర్థిత్వం కోసం దరఖాస్తులు ఆహ్వానం

**ఆత్మకూరు /సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సూచన మేరకు వచ్చే పురపాలి కాయ ఎన్నికల సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలి టీలోని 10 వార్డులలో భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేసేందుకు అభ్యర్థులతో ఆశిస్తున్న వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పుర బాజీ లోన్ లీడర్ అశ్విని కుమార్ భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు మండల సురేష్ ప్రధాన కార్యదర్శి రమేష్, సమ్మద్ ,చంద్రశేఖర్ కోరారు. దరఖాస్తు ఫారంలో ఈనెల 15వ తేదీలోపు పూర్తి చేసి దరఖాస్తు పత్రాలను సమర్పించాలని దరఖాస్తు పత్రం కొరకు జిల్లా నాయకులు కే ఆనంద్ సెల్ నెంబర్ 9912441144, ఆంజనేయులు ముదిరాజ్ సెల్ నెంబర్ 9701271722 గార్లను సంప్రదించాలని తెలిపారు.

## మోసపూరితంగా ప్లాటు అమ్మకం

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మోసపూరితంగా ప్లాటు విక్రయించిన వారి పైన కేసు నమోదయింది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన శ్రీరాములు(64)అనే వ్యక్తి నివాసం ఉంటున్న ఇల్లు పక్కనే ఉన్న 233.88చ.గజాల(ప్లాటు)ఖాళీ స్థలంను శ్రీరాములు తన దాయాదుల నుండి 2013సంవత్సరంలో కొనుగోలు చేశారు.కాగా ఈ ఖాళీ స్థలమును అదే గ్రామా నికి చెందిన బంక మల్లేష్,చిర్ప నర్సింలు అనే వ్యక్తులు గ్రామపం చాయతీలో మోసపూరితంగా యాజమాన్యం పత్రాలను పొంది. నాగర్‌క ర్నూల్ జిల్లా, తలకొండపల్లి మండలానికి చెందిన నరేష్ అనే వ్యక్తికి అమ్మ డం జరిగింది. అట్టి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తో మల్లేష్, నర్సింలు, నరేష్‌లు సదరు ప్లాట్‌ను మళ్లీ రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం మండలానికి చెందిన మరో వ్యక్తికి అమ్మినట్లు ఎస్సై తెలిపారు.సోమవారం శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంక మల్లేష్, చిర్ప నర్సింలుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలి



**కోడేరు, సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని ఎస్సై వేణుగోపాల్ మరియు సర్పంచ్ ముడావత్ శివ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నార్య నాయక్ తండాలో సర్పంచ్ ముడావత్ శివనాయక్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ మరియు కబడ్డీ టోర్నమెంట్ కు కోడేరు ఎస్సై వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరైక్రీడాసంబరాలను ప్రారంభించారు. యువత లోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే ప్రతి సంవత్సరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేస్తూ ప్రోత్సహిస్తు న్నామని నార్య నాయక్ తండా సర్పంచ్ ముడావత్ శివ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిందు పీర్య, ఎర్రన్న బావి తండా మాజీ సర్పంచ్ లచ్చిరాం నాయక్, నార్య నాయక్ తండ వార్డ్ మెంబర్లు ఇందిరమ్మ హనుమంతు నాయక్, చిట్టి బోజ్యా, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జప్తి సదగోడులో ఉచిత పాడిపశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం జప్తి సదగోడు గ్రామంలో పాడి రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ఉచిత పాడిపశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని నాగర్ కర్నూల్ జిల్లా పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ, మహబూబ్‌నగర్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భీమ్పాకుల గెలువమ్మ, ఉప సర్పంచ్ వాడి శెట్టి రాధా, వార్డు సభ్యులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాడి రైతులకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని, పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు.శిబిరంలో మొత్తం 92 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వాటిలో 31 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ పశు వైద్య శిబిరంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ పశువైద్య సిబ్బంది పి. శ్రీనివాసులు , ఎండి. అబీబ్, గోపాలమిత్రులు తిరుపతయ్య, అంజయ్య, శ్రీను మరియు గోపాలమిత్ర సూపర్వైజర్ మురలీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల : మున్సిపల్ కమిషనర్ శశిధర్



**ఆత్మకూరు/ సూర్యన్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలో సోమవారం మున్సిపల్‌కు సంబంధించిన 2026 మున్సిపాలిటీలకు, రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన ప్రకారం డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేసినట్లు మునిసిపల్ కమిషనర్ శశిధర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రదర్శనకు ఉంచినట్లు ఆయన తెలిపారు. మునిసిపాలిటీ ప్రజలు తమ ఓటు సరిచూసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీలోని ఒకటో వార్డు నుండి 10 వార్డులకు ఫోటో తో కూడిన ఓటరు జాబితా ప్రదర్శనకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది ,వార్డు అధికారులు కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## గౌరెడ్డిపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### - మాజీ ఎంపీపీ బండ పర్వతాలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల అభివృద్ధి సాధ్యమని చెప్పారు, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు సరఫరా చేసిన ఇందిరమ్మ చీరలను అందజేశారు, కార్యక్రమంలో సర్పంచి జిలకర శిరీష ఈశ్వర్, ఉప సర్పంచ్ సూర్య బాల గౌడ్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**వంగూరు సూర్య న్యూస్ :** రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ పబ్లిక్ స్కూల్ అదనపు గదులకు వారు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలతో పేదవిద్యార్థులకు నాణ్యమైనవిద్యనుఅందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపడుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను మండల కేంద్రంతో పాటు పోల్కంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడమైందని తెలిపారు.రాష్ట్రంలోనే తొలిసారిగా నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు క్యాంపస్ విద్యాలయంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి అత్యంత ప్రతిష్టాత్మకమైనదని పేర్కొన్నారు. మండల పరిధిలోని పోల్కంపల్లిలో ఏర్పాటు చేయనున్న పాఠశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లవ్యయంతో ఆధునాతన భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు అనుగుణంగా పనులు వేగవంతం చేసి నిర్మాణాన్ని నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ రాజేందర్ తహసిల్దార్ మురలీమోహన్ సర్పంచ్ అంకు నారమ్మ





సంబంధిత అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

- తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్ శివ శంకర్
- ఖానాపూర్‌లో వివేకాంద యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం విజయవంతం
- ఘనంగా వివేకానంద జయంతి



**బిజినేపల్లి సూర్యన్యూస్:** రక్తదానం చేసి సమాజంలో ప్రాణదాతలు కావాలని రాష్ట్రీయ స్వయం సేవక్ తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్ శివ శంకర్ కోరారు. మండలములోని ఖానాపూర్‌లో సోమవారం వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యములో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకాందుడి విగ్రహానికి సర్పంచ్ ఇందిరమ్మతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడారు. యువకులు సామాజిక బాధ్యతతో ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి, భవిష్యత్ తరాలు సక్రమమైన మార్గంలో పయనిస్తాయని అన్నారు. వివేకాందుడిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. యువత దేశం కోసం, తల్లిదండ్రుల కోసం, తోటివారికి అండగా ఉన్నప్పుడే సమాజం హర్షిస్తుందని తెలిపారు. యోగా పతంజలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వస్పరి శివుడు మాట్లాడుతూ యువత వివేకానందుడి జీవితాని ఆదర్శంగా తీసుకొని మంచి నడవడికతో నలుగురికి ఉపయోగపడేలా శీల దక్షత అలవర్చుకోవాలి తెలిపారు. ఈసందర్భంగా గ్రామ యువకులచే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారభించారు. 43 మంది యువకులు స్వచ్ఛందగా రక్తదానం చేసినట్లు మిత్ర వాలంట్రీ బ్లడ్ సెంటర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. ఉపసర్పంచ్ రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, మాజీ ఉపసర్పంచ్ వెంకట్రాములు గౌడ్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, సుదర్శన్, శేఖర్, మధు, విష్ణు, నరసింహ, మురళి, రామ్ మాధవ్, ప్రవీణ్, ప్రతాప్ రెడ్డి, నవీన్ రెడ్డి, బంగారయ్య, సురేష్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో ఇంటి నిర్మాణాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇళ్లు మాత్రమే కాదు గౌరవం, భద్రత, సంతోషం అందిస్తుందని తెలిపారు. కాబట్టి ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులు ఇంటి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, వార్డు అధికారులు చొరవ తీసుకుని నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు, సొంత ఇల్లు లేని ఆర్థికంగా వెనుకబడిన వారికి పక్కా ఇళ్లు నిర్మించుకోవడానికి సహాయం అందించే ఒక పథకం అని తెలిపారు. ఈ పథకంలోని ముఖ్య అంశాలు, సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందనీ తెలిపారు.ఇంటి స్థలం మరియు సహాయం,ఇల్లు లేదా భూమి లేని వారికి ఉచితంగా ఇంటి స్థలం/సైట్ తో పాటు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారు అని అన్నారు. ఈ సాయం నాలుగు దశల్లో (పునాది, గోడలు, శ్లాబ్ పూర్తయిన



తర్వాత, మరియు ఇల్లు పూర్తయిన తర్వాత) లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయబడుతుంది అని తెలిపారు. దారిద్ర్యరేఖ (బీపీఎల్)కు దిగువన ఉన్నవారు ,తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి, లబ్ధిదారుడికి లేదా అతని కుటుంబానికి సొంత పక్కా ఇల్లు ఉండకూడదు, లబ్ధిదారుడికి సొంతంగా ఖాళీ స్థలం ఉండాలి లేదా ప్రభుత్వం స్థలం ఇవ్వాలి, ఇంటి యజమానిగా మహిళనే గుర్తిస్తారు. అర్హత కలిగిన పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు లభించే విధంగా ప్రభుత్వం, మున్సిపల్ కార్యాలయం చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను విడుదల చేసిన మునిసిపల్ కమిషనర్ సైదులు

**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం రెండో సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వార్డుల వారీగా రూపొందించిన తుది ఓటర్ల జాబితాను మునిసిపల్ కమిషనర్ సి.హెచ్. సైదులు సోమవారం విడుదల చేశారు. మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జాబితాను బహిర్గతం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలోని మొత్తం 20 వార్డులకు సంబంధించిన ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించి తుది జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ జాబితాను ప్రజల సందర్శనార్థం మునిసిపల్ కార్యాలయంతో పాటు, స్థానిక తహసీల్దార్ కార్యాలయం మరియు ఆర్డీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచామని వివరించారు. ఓటర్లు తమ పేర్లను, వార్డు వివరాలను సరిచూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అశోక్ కుమార్ రెడ్డి,




సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, సీనియర్ అకౌంటెంట్ ప్రదీప్ చంద్ర, టీపీబీఓ సాత్విక్, వివిధ వార్డుల అధికారులు, బిల్ కలెక్టర్లు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
13 జనవరి 2026

## చదరంగం ఆడడం బుద్ధికి కసరత్తు : ఎంసీ తాండ సర్పంచ్ నిరంజన్



**లింగాల, సూర్య న్యూస్:** చదరంగం ఆడడం బుద్ధికి కసరత్తు పెట్టడం వంటిదని మేధా సంపత్తికి దోహదపడే చదరంగం క్రీడను చిన్నతనం నుంచే ఆడడం అలవర్చుకోవాలని ఎంసి తాండ సర్పంచ్ నిరంజన్ అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ఎంసి తండాలో విద్యార్థులకు యువకులకు వేరువేరుగా ఆటలు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా చదరంగం పోటీలను ప్రారంభించారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు చదరంగంలో పునాది వేయాలాన్నారు.జ్ఞానం విజ్ఞానం కలగలిపితేనే చదరంగంమని ఈ క్రీడను ఆడాలంటే ఎంతో మేధస్సు ఉండాలన్నారు. చదరంగం ఆటలో మేధాశక్తి, వ్యూహాత్మకత, కళా నైపుణ్యం కలిగి ఉంటాయని అన్నారు. విద్యార్థులు, యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు.మెరుగైన ఆలోచన దృక్పథం,మేధాశక్తి పెంపుదల కోసం చదరంగం క్రీడలో మెలుకువలు నేర్చుకొని రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రాచీన క్రీడైన చదరంగంలో ప్రావీణ్యం సాధించే దిశగా చేయూత అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురం గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు : సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం



**లింగాల, సూర్యన్యూస్:** శ్రీరంగాపురం గ్రామంలో సోమవారం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గత రెండేళ్ల అధికారుల పాలనలో భాగంగా చాలా కాలం నుంచి వీధి దీపాలు వెలగక చీకట్లో మగ్గుతు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గ్రామంలో ప్రధాన రహదారుల గుండా అదే విధంగా కాలనీలలో అలముకున్న చీకట్లను మటుమాయం చేస్తూ గ్రామాన్ని వెలుగులతో నింపేందుకు తక్షణమే స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ దీపాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టి దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రాత్రిపూట ఎల్ఈడి లైట్లు పనిచేయడంతో పాటు పగటిపూట విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట వేస్తూ లైట్ల నిర్వహణ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. రాత్రి వేళలో పడుతున్న ఇబ్బందులను తొలగిస్తూ వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సర్పంచ్ ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ఉప సర్పంచ్ రేణయ్య, పంచాయతీ కార్యదర్శి శకుంతల, అంజి,శ్రీను,నరేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ఉన్నతికి చేయూత - క్రీడా మైదానాన్ని చదును చేయించిన సర్పంచ్ లలిత చిరంజీవి



**లింగాల, సూర్యన్యూస్:** క్రీడల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ క్రీడాకారుల ఉన్నతికి చేయూత అందిస్తున్నట్లు చెన్నంపల్లి సర్పంచ్ నేనావత్ లలిత చిరంజీవి అన్నారు. సోమవారం చెన్నంపల్లి గ్రామంలోని పాఠశాల సమీపంలో క్రీడా మైదానం పనులను చేపట్టారు. జెసిబి సహకారంతో ముళ్ళ పొదలను, పిచ్చి మొక్కలను తొలగించి క్రీడలు ఆడడానికి అనువుగా మైదానాన్ని చదునుగా చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి క్రీడా మైదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చెన్నంపల్లి గ్రామ అభివృద్ధికి బాటలు వేయడంతో పాటు క్రీడారంగానికి పెద్దపీట వేస్తూ క్రీడాకారులు ఉన్నతికి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. యువతకు ప్రోత్సహించే విధంగా సంక్రాంతి సంబరాలు భాగంగా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ క్రీడా పోటీలకు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహ, సర్పంచ్ భర్త చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో యువత రాణించాలి : రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్




**లింగాల, సూర్య న్యూస్:** గ్రామీణ స్థాయిలో యువత క్రీడల్లో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండల పరిధిలోని రాయవరం గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ పోటీలను రెండో రోజు ఆటను టోర్నమెంట్ ధాత అయినా రాయవరం గ్రామ సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ ప్రారంభించారు. ఇరువురి జట్టు కెప్టెన్‌లతో మ్యాచ్‌కి ముందు టాస్ వేసి ఆటగాళ్ల కోరిక మేరకు స్వయంగా బ్యాటింగ్ చేసి సందర్శకులను అలరించారు. అనంతరం కమిటీ సభ్యులు సర్పంచ్ శ్రీనుయాదవ్ కు జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను యాదవ్ మాట్లాడుతూ యువతకు ప్రోత్సహించే విధంగా పోటీలను నిర్వహించి సంక్రాంతి పండుగని ఆనందంగా యువకులు గ్రామల వైపు దృష్టి మరల్చే విధంగా టోర్నమెంట్ చేపట్టామని అన్నారు. ప్రతి ఒక స్వంత ఊరి ఆటగాళ్లు గ్రామాల బాట పట్టి ఆటని ఆస్వాదించాలని అన్నారు. గెలుపు ఓటములు సహజమని ప్రశాంత వాతావరణంలో పోటీలు జరిగేందుకు ప్రతి ఒక్కరు నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. పోటీలను తిలకించడానికి స్థానికులు పెద్ద సంఖ్యల హాజరు కావడంతో క్రీడామైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం జట్టు కెప్టెన్‌లు కమిటీ సభ్యులు, సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవం



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఆర్డీఓ రాంచందర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతకాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడు తున్నారని, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారని అన్నారు. అలాంటి వారికి కాలక్షేపం కొరకు డే కేర్ సెంటర్ నిర్వ హించడం హర్షించదగ్గ విష యమని తెలిపారు. క్షేత్ర స్థాయి అధికారి సాయి మాట్లాడుతూ డే కేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, సీని యర్ సిటిజన్స్ కొరకు డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రేరీ, విశ్రాంతి తీసు కొనుటకు సౌకర్యాలు కల్పించామని, స్నాక్స్, పండ్లు అందించబడునని తెలిపారు. వయోవృద్ధులు ఈసదు పాయాన్ని వినియోగించుకో వాలని కోరారు.ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ గుడ్ యూనివర్స్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో గుడ్ యూనివర్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అనుష్క, సిడిపిఓ పార్వతి , ఎఫ్ఆర్ఓ సాయి, ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ నరసింహులు , జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆంజనేయులు





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన ఆంజనేయులు ఎంపికయ్యారు. ఇటీవల అక్టోబర్ 9, 10, 11, వరంగల్లు జిల్లా మహబూబాబాద్ రాష్ట్రస్థాయి అండర్ 19 కబడ్డీ ఛాంపియన్షిప్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రెండో స్థానం సాధించడం జరిగింది. అందులో అత్యంత ప్రతిభ కనబరిచిన బి, ఆంజనేయులు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12వ తేదీ నుండి 16 వ తేదీ వరకు హర్యానాలోని సోనీ పాత్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నారు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షతన కార్యదర్శులు ముచ్చర్లపల్లి జనార్దన్ రెడ్డి యాదయ్య గౌడ్ హర్షం వ్యక్తం చేశారు, ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసులు అసోసియేషన్ సభ్యులు రమేష్ మోహన్లాల్ డాక్య రామన్ గౌడ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెక్రెటరీ కురుమూర్తి గౌడ్ అభినందనలు తెలిపారు. క్రీడలకు కావలసిన వసతులను కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి సమకూర్చారు.

## జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి



**గద్వాల సూర్యన్యూస్:** జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం గద్వాల ఇండోర్ మైదానంలో సీఎంకప్ క్రీడా పోటీల టార్చ్ ర్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అదనపు ఎస్పి శంకర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఔత్సాహిక క్రీడాకారులకు సీఎం కప్ గొప్ప అవకాశమని, జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సీఎం కప్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. చీకట్లో ఏదైనా వస్తువును వెతికేందుకు టార్చ్ లైట్లు ఎలా వినియోగిస్తామో అలాగే ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీసేందుకు ఈ టార్చ్ ర్యాలీ దోహదపడుతుందన్నారు. యువతకు తన సందేశాలతో జాగృతం చేసిన స్వామి వివేకానంద జయంతి రోజునే ఈ సీఎం కప్ కార్యక్రమం ప్రారంభించుకోవడం శుభసూచకమని పేర్కొన్నారు. స్వామీజీ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సమాజంలో వ్యసనాలను రూపుమాపి, నవ సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ క్రీడలకు వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని ఆటలు ఆడేందుకు కేటాయిస్తే ఆనందంగా ఉండవచ్చన్నారు. ప్రస్తుతం తల్లిదండ్రుల వైఖరిలోనూ మార్పు వచ్చిందని పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ చాలామంది ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ దోహదపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి జోగులాంబ గద్వాల ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఉక్కు కండరాలు, దృఢమైన శరీరం కలిగిన యువత దేశాభివృద్ధికి అవసరమని పేర్కొన్న స్వామి వివేకానంద సూక్తులను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అదనపు ఎస్పీ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండడమే కాక మానసికంగానూ ఉల్లాసంగా ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. గ్రామస్థాయిలో నుంచి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు దోహదపడతాయన్నారు. దేశంలో 140 కోట్లకు పైగా జనాభా ఉండగా అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో రాణించే క్రీడాకారుల సంఖ్య తక్కువగా ఉందని, యువత సీఎం కప్ ద్వారా అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ఫలితంగా పుట్టిన ఊరుకు, దేశానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉండాలని దాంతో ఏ పని చేసినా విజయవంతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు క్రీడాకారులకు సీఎం కప్ టీ షర్టులను అందజేశారు. అనంతరం టార్చ్ ను వెలిగించి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ విజయలక్ష్మి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, డివైఎస్ఓ కృష్ణయ్య, ఎస్ జిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి బీసన్న, పలువురు పిఈటిలు, పీడీలు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను తీర్చిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి...!

## - రాంజీ తండల్లో లక్ష్మారెడ్డి సహకారంతో బోరు వేయించిన మంజు నాయక్



**బాలానగర్ సూర్యన్యూస్:** రాంజీతాండవాసుల దాహార్తిని తీర్చాలన్న సంకల్పంతో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సహకారంతో బోరు వేయించడం జరిగిందనీ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మంజు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంజు నాయక్ మాట్లాడుతూ రాంజీ తండాలో నీటి సమస్యను మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి తండలో బోరు వేయించేందుకు సహకరించాలని ఈ సందర్భంగా ఆదివారం రాంజీ తండాలో బోరు వేయడంతో పుష్కాలంగా నీళ్లు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి రాంజీ తండా వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## తాండ అభివృద్ధికి కృషి చేద్దాం : సర్పంచ్ హరి సింగ్



**కోయిలకొండ సూర్య న్యూస్:** గిరిజనులు అంతా ఐక్యంగా ఉండి తాండ అభివృద్ధికి కృషి చేద్దామని ఉబ్బడి తండా సర్పంచ్ హరి సింగ్ తెలిపారు మండలంలో ఉన్న ఉబ్బడి తండా గ్రామపంచాయతీలోని సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీలో ఉన్న తండాల సమస్యల గురించి చర్చించుకోవడం జరిగిందని సర్పంచ్ తెలియజేశారు. ఉప సర్పంచ్ గోవింద నాయక్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు గౌడ్, అంగన్వాడి టీచర్లు, వాడు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండలంలో స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో సూర్య 2026 నూతన క్యాలెండర్‌ను తాహసిల్దార్ మల్లారెడ్డి చేతుల మీదగా సోమవారం రోజు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మల్లారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, ఆర్ ఐ మల్లేష్, ఆర్ ఐ ఆశ మేడం, ఆఫీస్ సిబ్బంది ఉద్యోగులు, స్థానికులు పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు. సమాజానికి ఉపయోగపడే విధంగా ముఖ్యమైన రోజులు, పండుగలు, సమాచారంతో ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ సూర్య పత్రిక క్యాలెండర్ ప్రజలకు వారధిగా ప్రతిక్షణం ప్రజల కోసం మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం క్యాలెండర్లను అందరికీ పంపిణీ చేశారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే




**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** క్రీడలతోనే మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలో కౌకుంట్ల మండలము దాసరి పల్లి గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు యువకుల ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్ ను అంద చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని దానిపెంపొందిం చేందుకు దోహదపడతాయన్నారు క్రీడలు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌నాయకులు మాశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆంజనేయరెడ్డి కాంగ్రెస్ నాయకులుయువకులు పాల్గొన్నారు.

# పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థికంగా ఎదుగుతారు - సర్పంచ్ శిరీష

## - నూతనంగా పశువుల స్టాండ్ ప్రారంభించిన పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి





**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ పశువైద్య శిబిరం వద్ద నూతనంగా పశువుల స్టాండ్ సర్పంచ్ శిరీష అల్వాల రాజశేఖర్ సహకారంతో ఏర్పాటు చేసిన మండల పశు వైద్య అధికారులు డాక్టర్ ఉష, డాక్టర్ వినయ్ కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కే.శిరీష అల్వాల రాజశేఖర్ రెడ్డి పాల్గొని పశువుల స్టాండ్ ప్రారంభించారు..ఈ సందర్భంగా డాక్టర్ ఉష మాట్లాడుతూ పశువులకు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని, 47 పశువులకు చికిత్స,15దూడల కు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగిందని,40 గొర్రెలు, మేకలకు 50 కోళ్లకు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సకాలంలో పశువుల ఎదను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించాలని, ఏడాదికి ఒక పశువుకి ఒక దూడ వచ్చేలా చూసుకోవాలని,కృత్రిమ గర్భధారణ వల్ల గ్రామాలలో మేలు జాతి పశు సంపద పెరిగి తద్వారా తలసరి పాల ఉత్పత్తి పెరుగుతుందని డాక్టర్ ఉషపాడి రైతులకు చెప్పడం జరిగినది.గ్రామ సర్పంచ్ కే. శిరీష రాజశేఖర్ రెడ్డి పశు పోషకలతో మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, పశువుల సంరక్షణలో పోషకలు తగ్గిన శ్రద్ధ చూపాలన్నారు.ఇలాంటి ప్రత్యేక పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి నరసింహ, వార్డు మెంబెర్స్, వెంకటేష్, పరుశురాముడు, సవారీ, గ్రామస్తులు శివన్న, గోపాల్, ఉల్వ నర్సింహా, శ్రీశైలం, కిష్టన్న, నర్సింలు, ఎర్రన్న, నడిపన్న, ప్రభాకర్, ప్రశాంత్,నాగరాజు, రమేష్, ఓంశంకర్, పశువైద్య సిబ్బంది ఎం.రాముడు, మధు తదితరులు పాల్గొన్నారు.

# మద్వార్ గ్రామాన్ని అగ్రగామిగా నిలుపుదాం : సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మాధ్వార్ గ్రామంను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామని సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ప్రజలు, అధికారులు హాజరయ్యారు.ఈసందర్భంగా సర్పంచ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలకు సంబంధించి గ్రామంలో ఉన్న మురుగునీటి గుంతలు పూడ్చడం డ్రైనేజ్ క్లీన్ చేయడంతో పాటు రోడ్ల పైన ఉన్న గుతంలో మట్టి పూల్చడం గతంలో సిసి రోడ్ వేసిన పక్కన మొరం వెయ్యాలని తాగునీటి సమస్స, వీధి దీపాలు ఏర్పాటు, సిసి రోడ్లు, డ్రైనేజీలు గ్రామంలో ఉన్న ప్రభుత్వం పాఠశాలలో టీచర్ల కొరత ఇతర సౌకర్యాలు తాగునీటి సమస్య త్వరలో పూర్తవుతుంది విద్యుత్ సమస్య, బాల్య వివాహాలు,పై అవగాహన వంటి అన్ని అంశాలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతొ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు అలాగే గ్రామాలలో వోల్టేజ్ విద్యుత్ సమస్యని త్వరలో పరిష్కరిస్తామని అని అన్నారు అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీల రాజేష్,మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ కథనాల శివాని శ్రీనివాసులు, వార్డు మెంబర్, డాక్టర్ మల్లేపల్లి ఆశన్న, గుడిసె పాపమ్మ, బాట జయమ్మ, బాట నరసింహులు, పులకోరి నాగప్ప, వడ్ల శ్రీనివాసులు, వడ్ల సత్యనారాయణ, ఆర్.ఎం.పి రామకృష్ణ, మాజీ ఎంపిటిసి గాళ్ళ రాములు, జంగం బసవరాజు యువత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీల టార్చి ర్యాలీని ప్రారంభించిన ధరూర్ సర్పంచ్ డి.ఆర్.విజయ్ కుమార్




**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ఎడిషన్ 2 సీఎం కప్ టార్చ్ ర్యాలీని జ్యోతిని వెలిగించి జండా ఊపి ప్రారంభించిన ధరూర్ సర్పంచ్ డి.ఆర్.విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందన్నారు. చీకట్లో ఏదైనా వస్తువును వెతికేందుకు టార్చ్ లైట్‌లు ఎలా వినియోగిస్తామో అలాగే ప్రతిభగల క్రీడాకారులను వెలికి తీసేందుకు ఈ టార్చర్యాలీ దోహదపడు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్పు-2025 పల్లె నుంచి ప్రపంచ స్థాయికి విజేతలను వెలుగు తీసే కార్యక్రమంలో అందరూ యువతి యువకులు పాల్గొని మీయొక్క ప్రతిభను కనబరచాలని జాతీయ ప్రపంచ స్థాయిలో వెలగాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల యువజన శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు మరియు ఉప సర్పంచ్ ఈదన్న మాజీ ఎంపీటీసీ దౌలన్న మరియు భాస్కర్ రెడ్డి, రాములు, రామకృష్ణ, పెద్ద రాములు,రాజు, సత్యన్న, శ్రీనివాస్, లాజర్, సంజీవ్,రాజు, క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

# గ్రామానికి దిక్సూచి సర్పంచ్

## - టీం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూమర్ల నిరంజన్

## - సర్పంచి ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం





**పాలమూరు సూర్య న్యూస్:** గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ సర్వతో అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూమర్ల నిరంజన్ అన్నారు. సోమవారం టీం జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్ అధ్యక్షతన టీఎన్జీవో జరిగిన 2025 తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన మాల సర్పంచులు,మాల ఉపసర్పంచ్‌లకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచులు నిస్వార్థంగా పారదర్శకంగా పనిచేయాలని, గ్రామాల్లో విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామంలో పరిశుభ్రత పచ్చదనం పారిశుద్ధ్యం మహిళా సాధికారిక యువతకు ఉపాధి అవకాశాలు లాంటి అంశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు గ్రామానికి వచ్చే ప్రతి పథకంపై సంపూర్ణ అవగాహనతో ఉండి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం సర్పంచ్లను ఉపసర్పంచులను వార్డు మెంబర్లను శాలువాలు, పూలమాలలు, మొమెంటులతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన సలహాదారులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి ఆంజనేయులు,జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కర్ణం కిషన్,ప్రధాన కార్యదర్శి మనెరంగ ఆవుల, ఆవుల సుధీర్ గ్యాంగ్ హనుమంతు, ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
13 జనవరి 2026

## సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక 2026వ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**నారాయణపేట జిల్లా జిల్లా ప్రతినిధి సూర్య (మరికల్ సూర్య న్యూస్) :** మరికల్ మండల కేంద్రంలో సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక 2026 వ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక డిజిటల్ మీడియా రంగంలో రాణిస్తూ ఎంతోమంది పేక్షకుల పాఠకుల మనసులో ఒక గుర్తింపు స్థానంగా ఉందని ప్రజల మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలకు చేరవేయడంలో అగ్రస్థానంగా ఉందని మరింత ఆదరణ పొందాలని నేను ఆకాంక్షించుచున్నానని తెలుపుతూ అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోప చెన్నయ్య. మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లగొండి వీరన్న. పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్. ట్రైసన్ రఘు. పోలమోని ఆంజనేయులు. రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 18న రాష్ట్రస్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఎంపికలు విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణం సెయింట్ మార్క్స్ హైస్కూల్ మైదానంలో ఈనెల 18న ఆదివారం డైరెక్ట్ గా రాష్ట్రస్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ సబ్ జూనియర్,బాల బాలికలకు, సీనియర్ మహిళ పురుషులకు రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించి, క్రీడా ప్రతిభను చాటిన వారిని జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక చేసి, ఫిబ్రవరి మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ లో జరుగు సౌత్ జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు పంపుతామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. నారాయణపేట జిల్లాలోని ఆసక్తిగల బాలబాలికలు ఆధార్ కార్డు ,బోనో ఫైడ్ ,క్రీడా దుస్తులు ధరించి పాల్గొనాలని, రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ క్రీడలలో పాల్గొను క్రీడాకారులు ప్రతి ఒక్కరూ 200 ఎంట్రీ ఫీజు చెల్లించాలని బి.గోపాలం తెలిపారు. మూడు క్యాటగిరీలలో జిల్లా నుండి తొమ్మిది మంది బాలికలు, తొమ్మిది మంది బాలురు మాత్రమే పాల్గొనాలని, క్రీడాకారులు ఈనెల 17న శనివారం సాయంత్రం 4గంటలకు తాండూరు పట్టణం సెయింట్ మార్క్స్ హైస్కూల్ యందు, క్రీడల నిర్వహణ కార్యదర్శి ఎం. రాములు పి ఈటి( 99 513 43432) కి రిపోర్టు చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. మిగతా వివరాలకు 7702 7131 39, 966 6745851. నంబర్లను సంప్రదించగలరు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అచ్చంపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి ప్రభుత్వం అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తోందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, ఉప్పునుంతల సర్పంచ్ చింతగాళ్ల శ్రీనివాసులు, మామిళ్ళపల్లి సర్పంచ్ మోకరాల మోహన్ గౌడ్, ఉప సర్పంచ్ పానం సైదులు, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేడమోని భాస్కర్, గంగుల నరసింహారెడ్డి,సామ వెంకటేష్,జరపాటి సుదర్శన్ పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు పొందాలంటే 'ఫార్మర్ రిజిస్ట్రీ' తప్పనిసరి

### - మండల వ్యవసాయ అధికారి జనార్ధన్



**ఐజ సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాలు రైతులకు నేరుగా చేరాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా 'ఫార్మర్ రిజిస్ట్రీ' చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జనార్ధన్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని యాపదిన్న గ్రామంలో ఏఈఓ అరవింద్ అధ్యక్షతన గుడిదొడ్డి, యాపదిన్నె, కురువపల్లి మరియు వెంకటాపురం గ్రామాల రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కొరకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందని, అవి రైతులకు అందాలంటే ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తప్పనిసరని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వ ఫలాలు అందుతాయని, రైతులందరూ వెంటనే తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను గానీ లేదా మీ-సేవ కేంద్రాలను గానీ సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, నానో యూరియా వాడకం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా పంట దిగుబడి పెరుగుతుందని వివరించారు. పూర్వకాలంలో వలె రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపి భూములను సారవంతం చేసుకోవాలని, సేంద్రియ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన దిగుబడి సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్

### - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**గద్వాల సూర్య న్యూస్ :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 అర్జీలను జిల్లా అదనపు ఎస్పీ కె శంకర్ పరిశీలించారు. ఫిర్యాదు దారులతో జిల్లా అదనపు ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

## నర్వలో జోరుగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





**నర్వ సూర్య న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం రోజు నర్వ మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ యొక్క ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు ట్రైనీ కలెక్టర్ కె ప్రణయ్ కుమార్ బహుమతులు అందజేశారు. గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా రాజు పల్లి గ్రామానికి చెందిన వర్షిని కి పదివేల రూపాయలు, రెండవ బహుమతి పెద్ద కడుమూరు గ్రామానికి చెందిన వరలక్ష్మి కి 5వేల రూపాయలు, మూడవ బహుమతిగా నర్వ గ్రామానికి చెందిన పావని మరియు ప్రవళిక, నాల్గవ బహుమతిగా వుందెకోడు గ్రామానికి చెందిన భవాని, వీరందరికీ బహుమతి దాతలుగా మొదటి బహుమతికి 10000=00 రూపాయలు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బీసం మంజుల చెన్నయ్య సాగర్, రెండో బహుమతిగా 5000, ప్రతిభ హై స్కూల్ నర్వ యజమాన్యం వారు, మూడో బహుమతిగా 2000 రూ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, రూపాయలు, నాల్గవ బహుమతి జంగం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాజా రెడ్డి కిసాన్ కాంగ్రెస్ నర్వ మండల అధ్యక్షులు అందజేశారు. ఈ యొక్క ముగ్గుల పోటీల నిర్వహణను ఎంపీడీవో శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది నిర్వహించారు. ఈ యొక్క బహుమతుల ప్రధాన కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ విధానాలు వ్యతిరేకిస్తూ 16 నుండి జీపు జాతా

**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 16 నుండి జీపు జాత చేపడుతున్నామని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ,రైతు సంఘాల నాయకులు తెలిపారు. సోమవారం సిఐటియూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆయా సంఘాల సంయుక్త సమావేశంలో నల్లవెల్లి కురుమూర్తి, కడియాల మోహన్, ఏ లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలు, లేబర్ కోడ్ల,ఉపాధి హామీ చట్ట నిర్వీర్యాని వ్యతిరేకిస్తూ మూడు జీపూ జాతాలు చేపడుతున్నామన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు జాతా లకు స్వాగతం పలికి విజయ వంతం చేయాలనీ కోరారు. సమావేశం లో నాయకులు ఆది విష్ణు, ఈశ్వర్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని చిన్న మునుగాలచెడ్ కు చెందిన పాలెం విష్ణు ఇటీవల ద్విచక్ర వాహన పై ప్రయాణిస్తూ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాద ఘటనలో మృతి చెందగా సోమవారం మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కాటం శ్రీనివాస్ గౌడ్, శ్రీను, రాజ గౌడ్, వెంకటస్వామి, దాస్, స్వామి, వేణుగోపాలరావు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు ఖాజా మైనొద్దిన్



**అడ్డాకుల, సూర్యన్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, డైమండ్ పౌల్ట్రీ అధినేత ఖాజమైనొద్దిన్ సోమవారం మహబూబ్‌నగర్‌లో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచు, ఉపసర్పంచుల కు నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో కేటీఆర్ సమక్షంలో తన అనుయాయులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఇటీవల జరిగిన సర్పంచు ఎన్నికల్లో అడ్డాకుల కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రధాన రాజకీయ పార్టీలు బలపరిచిన అభ్యర్థులకు గట్టి పోటీని ఇచ్చి స్వల్ప తేడాతో గెలుపును అందుకోలేకపోయారు. కొన్ని సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ మండల ప్రజలకు ఖాజా మైనొద్దిన్ మరింత చేరువ అయ్యారు. కాగా ఖాజా మైనొద్దిన్ బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయావకాశాలు ఎలా ఉంటాయోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## హైవే దగ్గర ఉన్న గ్రామాలలో ప్రమాదాలు అరికట్టాలి ఎంవిఐ వాసుదేవరావు



**పెబ్బేరు సూర్యన్యూస్:** రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ప్రమాదాలు అధికంగా జరుగుతన్న నేషనవిల్ హైవేకు దగ్గరగా ఉన్న తోమాలపల్లి గ్రామాన్ని మోడల్, రోడ్ సేఫ్టీ విలేజ్‌గా ఎంపిక చేసినట్లు పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావు ప్రకటించారు. సోమవారం ఆర్టీఏ పెబ్బేరు, నేషనల్ హైవే అథరిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంవిఐ వాసుదేవరావు మాట్లాడుతూ రోడ్డు భద్రతా వాలంటీర్లుగా. రాంబాబు. వేణు. భాస్కర్. చంటి. నరసింహ అయిదుగురిని గుర్తించి ప్రమాదాలు జరిగినే వెంటనే స్పందించి సహాయక చర్యలు అందజేయాలని వారికి సూచించారు. నేషనల్ హైవే అథరిటీ శాఖ ద్వారా వాలంటీర్లకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం మాక్సిక్యాబ్ మరియు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి అశోక్, నేషనల్ హైవే ఇన్సిడెంట్ మేనేజర్ తిరుపతయ్య, గ్రామస్థులు, వెహికిల్ డ్రైవర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీకేజీ ఐదుగురికి గాయాలు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం కత్తెపల్లి గ్రామంలో సోమవారం ఉదయం గ్యాస్ లీకేజీలో ఐదుగురికి గాయాలైన సంఘటన చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భారతి, ఇంటిలో సిలిండర్ గ్యాస్ వెలిగించుచుండగా ఆకస్మాతగా, మంటలు చెలరే గాయి పక్కనే ఉన్న పిల్లలకు కూడా మంట అంటుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదం గ్యాస్ పైప్ లీకేజీ వలన జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం పరిచారు. ఈ సంఘటనలో భారతి మరియు ఆమె పిల్లలు సంధ్యా ,లోకేష్ ,లావణ్య, శ్రీ వాణిల కు గాయాలు కావడంతో గ్రామస్తులు ప్రైవేట్ వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స నిర్వహించి ,మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు భద్రత ఉత్సవాల్లో



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** 44వ జాతీయ రహదారి మీద పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. సోమవారం రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగఉండవెల్లి ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహన దారులు కచ్చితంగా పాటించవలసిన నియమాలను తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని.18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని వాహనదారుడు ఎప్పుడు ఎడమవైపు నడవాలని. మందు తాగి వాహనాలు నడప రాదని ఫోర్ వీళ్ళ సువాహనదారులు సీటు బెల్టు కచ్చితంగా ఉండాలని పై నిబంధనలను పాటించకపోతే ఉల్లంఘనలో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై శేఖర్ వారు తెలిపారు. హైవే అథరిటీస్ అధికారులకు. సిబ్బంది కూడా నిబంధాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ అధికారులు. ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో బంగారు భవిష్యత్తు ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** క్రీడలతో విద్యార్థులకు క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు దక్కుతుందని నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో నీ మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను ఎస్సై వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు.క్రీడలతో పోటీ తత్వం పెరుగుతుందని క్రమం శిక్షణ అవలంబిస్తున్నారు.క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు బాగు పడుతుందని అన్నారు.ఈ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు 30 మందిని ఎంపిక చేసినట్లు కార్యదర్శి రమణ తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18న అదిలాబాద్ లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్ లు,పి ఈ టీ లు పాల్గొన్నారు.

## సూర్య క్యాలండర్ ను ఆవిష్కరించిన సర్పంచ్ వెంకటమ్మ హన్మంతు ముదిరాజ్



**దామర గిద్ద సూర్య న్యూస్ :** సూర్య దినపత్రిక క్యాలండర్ ను సోమవారం వత్తు గుండ్ల గ్రామ సర్పంచ్ మ్యకలి వెంకటమ్మ హన్మంతు ముదిరాజ్ ఆవిష్కరించారు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హన్మంతు నాయక్ ఉపసర్పంచ్ అనిత, వార్డు సభ్యులు సాయిలు ,ఆనందమ్మ వెంకటేష్ తోపాటు గ్రామస్తులు చిన్న కనకప్ప ,మాజీ ఉపసర్పంచ్ మోతూ పల్లి నర్సింలు కే.సాయిలు, దాసరి నర్సింహ గోవింద్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన అధికారులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను సోమవారం జిల్లా అధికారుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు డీఆర్‌డీఏ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, మిషన్ భగీరథ ఈఈ రంగారావు, డీపీఆర్‌వో రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, పీఆర్ డిప్యూటీ ఈఈ జబ్బార్ కలిసి ఎస్పీ కి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఆప్యాయంగా పలకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, అధికారులందరికీ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా అభివృద్ధి మరియు ప్రజల భద్రత కోసం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## జక్కంపల్లి చెరువు నుంచి యాసంగి పంటకు నీటి విడుదల



**మద్దూరు సూర్య న్యూస్ :** కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామంలో యాసంగి పంటకు రైతుల ఆదేశాల మేరకు గ్రామంలో ఉన్న జక్కంపల్లి చెరువు నుంచి సోమవారం మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మత్స్య శాఖ అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అనంత్ రెడ్డి తదితరులు కలిసి నీటిని విడుదల చేశారు.

## దామరకిద్ద మండల ప్రీమియర్ లీగ్(డిఎంపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ ఐ : పి. రాజు

**- 26 స్ట్రాటెజిస్ ఎలక్షన్ రీసెర్చ్ వ్యవస్థాపకులు : వి ఎన్ రవీందర్**





**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం డి ఎం పి ఎల్ దామరగిద్ద మండల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై పి. రాజు, మరియు 26స్ట్రాటెజిస్ ఎలక్షన్ రీసెర్చ్ వ్యవస్థాపకులు వి ఎన్ రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యం కలిగి ఉండాలని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని కోరుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత భారత దేశ ఔన్నత్యాన్ని ఆధ్యాత్మికతను విశ్వా వ్యాపితం చేసిన చైతన్యమూర్తి తత్వవేత్త అయినటువంటి స్వామి వివేకనంద జయంతి శుభాకాంక్షలతో పాటు అందరికీ ఆల్ ద బెస్ట్ చెబుతూ మ్యాచ్ ను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మ్యాచ్ నిర్వాహకులు బాపన్ పల్లి ఉపసర్పంచ్ ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయాలపై కఠిన చర్యలు : ఎస్సై నవీద్



**కృష్ణ సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారుతున్న చైనా మాంజా (నైలాన్ దారం) వినియోగాన్ని అరికట్టేందుకు కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కఠిన చర్యలు చేపట్టామని కృష్ణ ఎస్సై ఎస్.ఎం. నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నవీద్ ఆధ్వర్యంలో కృష్ణ పోలీసులు గాలిపటాలు విక్రయించే దుకాణాలపై సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నాయా అనే విషయంపై సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో చైనా మాంజా లభిస్తే సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. పండుగ కాలంలో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్సై పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : ఎస్సై తిరుపాజీ



**కోయిల్ కొండా సూర్య న్యూస్:** వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు అతివేగంతో వెళితే ప్రాణాలకు హాని ఉంటుందని ఎస్సై తిరుపాజి తెలిపారు. మండలంలో ఉన్న ఆచార్య పూర్ గ్రామపంచాయతీలోని ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, బైక్ నడిపే ప్రతి ఒక్కరూ ముగ్గురిని ఎక్కించుకొని వెళ్లరాదని తెలియజేశారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించినప్పుడే ప్రాణాలకు రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా పోలీస్ ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలకు ఎస్ఐ క్లుప్తంగా వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి లేదంటే ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను పాటించని వారిపై జరిమానాలతో పాటు, చట్టరీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, గ్రామ పెద్దలు, మహిళలు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం వివేకానందుడు ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల, సూర్య న్యూస్:** స్వామి వివేకానందుడు యువతకు ఆదర్శమని ఆయన ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతూ లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని అందజేస్తూ ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం వివేకానందుని జయంతి వేడుకలలో భాగంగా అప్పాయిపల్లి గ్రామంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అప్పాయి పల్లి గ్రామ ప్రధాన కూడలిలో గల స్వామి వివేకానందుని విగ్రహానికి ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు యాదగిరి సలేశ్వరం తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి మనిషిలో సేవాభావం దయాగుణం ఉండాలని అన్నారు. యువకులు మహానుభావుల చరిత్రలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విజయానికి తొలిమెట్టు ముందుగా తనపై తనకు నమ్మకం కలిగి ఉండటమేనని అన్నారు. యువత సన్మార్గంలో పయనించాలన్నారు. దయాగుణం, సేవా దృక్పథం, దేశభక్తిని కలిగి ఉండాలని అన్నారు. వివేకానందుని సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వివేకానందుని అడుగుజాడల్లో యువత ముందుకు సాగుతూ ఆయన భావాజాలాన్ని భవిష్యత్తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

## పదరలో ఘనంగా స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు.



**పదర. సూర్య న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలను సోమవారం నాడు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పదర మండల కేం ద్రంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వివేకానంద యువజన సంఘం పదర మండల అధ్యక్షులు ప్రశాంత చారి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం అందరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పదర సర్పంచ్ రాయ ఎల్లమ్మ. మాజీ సర్పంచ్ రాయ శ్రీనివాసులు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోలి వెంకటయ్య. జిల్లా నాయకులు చిన్న చంద్రయ్య. నీలం రవి. గోలి శ్రీనివాసులు. రమేష్ యాదవ్. వివిధ పార్టీల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం అచ్చంపేట మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు యువతకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకాలని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో యువశక్తి పాత్ర అత్యంత కీలకమని, స్వామీజీ చూపిన ఆత్మవిశ్వాసం, సేవాభావం, జాతీయత భావనలు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. వివేకానందుని జీవితం, సందేశాలు భారత యువతలో స్ఫూర్తిని నింపుతాయని, సామాజిక సేవ, దేశసేవకు అంకితభావంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోలంకి శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## అడ్డాకులలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండలంలో సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ వేడుకలను విద్యార్థులు, నాయకులు, మహిళలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహానికి కాంగ్రెస్,



బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సనాతన ధర్మమూలాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేసి దృఢమైన దేశాన్ని నిర్మించిన మార్గదర్శి స్వామి వివేకానంద అని కొనియాడారు. శాఖపూర్ లో సర్పంచ్ నాగమోని సుశీల ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు విడివిడిగా పాల్గొన్నారు.

## తెలకపల్లిలో ఘనంగా వివేకానంద జయంతి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రం వివేకానంద చౌరస్తాలో సోమవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు, ఆర్ఎస్ఎస్ పర్యావరణ కార్యవాహ ప్రముఖ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శమన్నారు, వివేకానంద బాటలో యువత ముందుకు సాగి దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, పలువురు వక్తలు ప్రసంగించారు, వివేకానంద సమితి సభ్యులు, గ్రామస్తులు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద



**వెల్దండ సూర్య న్యూస్ :** యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకనంద అని. మండల కన్వీనర్ రేణిగుంట్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రం ప్రధాన కూడలిలో స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వామి వివేకానంద సర్వం శతాబ్దం దాటిన నేటికీ ఆ మాటలు యువకుల హృదయాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయఅని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు. చరణ్. అభిలాష్. స్వామి. శివ. మణికంఠ. చరణ్ చారి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల మండల కేంద్రంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలోని స్థానిక పోచమ్మ చౌరస్తాలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ అధ్యక్షులు చింతగాళ్ల మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కట్ట గోపాలరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కట్ట గోపాలరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. యువత సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ, సక్రమమైన మార్గంలో నడవాలని, సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించడమే స్వామి వివేకానంద సందేశమని తెలిపారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చింతగాళ్ల సుధాకర్, బి. స్వామి, జగదీష్, అంతటి వెంకటయ్య గౌడ్, మేడమోని శ్రీను, ఎల్లయ్య యాదవ్, మహేష్ యాదవ్, బొల్లె మల్లయ్య, ఎన్. రమేష్ గౌడ్, రాము, మొగిలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**కోయిలకొండ సూర్య న్యూస్:** స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా శ్రీరామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కోయిలకొండ లో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామి వివేకానంద సమాజానికి ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రతి యువత స్వామి



వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానందుడి బాటలో నడవాలి-వీసీ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలో ర్యాలీ నిర్వహించి యూనివర్సిటీ పీజీ కాలేజీలో స్వామి వివేకానంద చిత్రపటానికి పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ పూలమాల వేసి ప్రసంగించినారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,స్వామి వివేకానంద గారి యొక్క పుట్టినరోజును యువజన దినోత్సవం గా భారతదేశంలో జరుపుకోవడం చాలా సంతోషమన్నారు భారతదేశంలో అత్యధికంగా యువత ఉంది కాబట్టి స్వామి వివేకానంద ఆలోచనలను యువత పాటించి దేశ భవిష్యత్తు కొరకు పాటుపడాలని కోరారు. జనవరి 12వ తేదీని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటూ యువతలో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం, క్రమశిక్షణ మరియు మానవత్వానికి సేవ చేయడానికి స్ఫూర్తినిస్తుంది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు ,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ,యూనివర్సిటీ పీజీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్

## వివాకానంద జీవితం అందరికీ ఆదర్శప్రాయం



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని వీరన్నపేట కూడలిలో స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని పవనపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. అనంతరం బ్లడ్ డోనార్స్ కు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాల,ఎంపీ డీకే అరుణ బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు.మర్లు డివిజన్ లోని బ్రైట్ స్కూల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జెండా కర్రాను ఎంపీ డికె అరుణ ప్రారంభించారు.

## ఆదర్శప్రాయుడు వివేకానందుడు



**ఆత్మకూరు/ సూర్యన్యూస్:** యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం యువజన దినోత్సవ సందర్భంగా ,వివేకానంద జన్మదిన పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలో ఆవోప సంఘం ఆధ్వర్యంలోవివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోనే స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ,మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ యొక్క ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన మహానుభావుడు వివేకానందుడు అని కొనియాడారు. యువత స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. ఆయన సూచించిన సూక్తులను వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కల్వ గురు ప్రసాద్, కార్యదర్శి ఏపూరి కిరణ్ కుమార్ కోశాధికారి కాపర్తి రామకృష్ణ, వనిత క్వీన్స్ క్లబ్ సభ్యులు అధ్యక్షురాలు ఏపూరి సరిత ,కార్యదర్శి ఓరుగంటి వీణ ,కోశాధికారి కాపర్తి శ్వేత ,ఆవోప సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలి.
## ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులదే జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశమందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 29 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు,అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి,వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 20 ఫిర్యాదులు.
## - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ఆఫీస్ను అందరూ అధికారులూ అప్డేట్ చేసుకోవాలి అని కలెక్టర్ అధికారులనూ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను డిప్యూటీ కలెక్టర్ లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా ముగ్గుల పోటీలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలో నవాబుపేట గ్రామ కురిహినిశెట్టి సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం నాడు సందడిగా రంగవల్లుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,యువతులు,చిన్నారులు పాల్గొని పలు రకాల రంగురంగుల ముగ్గులు వేశారు,విజేతలకు సంక్రాంతి పండగ రోజు బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శివకుమార్, శివస్వామి, చంద్రశేఖర్, కిరణ్ కుమార్, మంద కృష్ణయ్య, శశిధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పాలమూరు సమస్యలు పరిష్కరించండి
## - అడిషనల్ కలెక్టర్‌కు సిపిఎం వినతి



**పాలమూరు సూర్య న్యూస్:** పాత పాలమూరులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పట్టణ కార్య దర్శి చంద్ర కాంత్ ఆధ్వర్యంలో సోమవారం అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఎర్ర కుంట నుండి వచ్చే మురుగు నీరు పాతపాలమూరు దళితుల కాలనీ నుండి వెళుతున్నాను ఇబ్బందులు పడుతున్నారని, గోల్ మసీదు నుండి రైసా మసీదు మీదుగా ఇమామ్ సాబ్ కుంటలోకి వెళ్ళేటట్లు చేయాలని,పోచమ్మ గుడి లైన్లో కూలిపోయిన కల్వర్ట్ ను పునర్ నిర్మించాలని, మన్యం, రాములు ఇంటి వరకు ఉన్న కాలువను తొలగించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. చెడి పోయిన హ్యాండ్ పంపు బాగు చేయాలనీ,కాలని లో సిసి రోడ్డు వేయాలని, నిరూపయోగంగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గరున్న సామూహిక మరుగుదొడ్లను తొలగించి స్మశాన వాటికకు వెళ్లే దారిలో ఉన్న సికం భూమిలో మినీ ఫంక్షన్ హాల్ను నిర్మించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం పట్టణ నాయకులు రాజ్ కుమార్, విష్ణువర్ధన్ లు ఉన్నారు.

## కేటీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో భాగంగా, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంబీసీ గ్రౌండ్లో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లను సన్మానించేందుకు సోమవారం నిర్వహించిన" ఆత్మీయ అభినందన సభకు" బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీనివాస్,మాజీ ఏఎంసీ చైర్మన్ పురుషోత్తం, మాజీ ముడా డైరెక్టర్ గండు చెన్నయ్యల ఆధ్వర్యంలో మండలంలోని బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా గెలుపొందిన సర్పంచులు,ఉప సర్పంచ్లు,వార్డు నెంబర్లు,పార్టీ శ్రేణులు బహిరంగ సభకు దాదాపు 400ల ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా తరలి వెళ్లారు.

## కులాంతర వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అండ,
## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** రాష్ట్రంలో కుల వ్యవస్థ మూలంగా ఏర్పడిన సామాజిక విభేదాలను తొలగించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. కులాంతర వివాహం చేసుకున్న 5 జంటలకు సోమవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ లతో కలిసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. సి అనిత రాము, వి లలిత నిమ్మల రాజకుమార్, కిరణ్ లాల్చంద్ కల్బుత్, మునగర శ్రీకాంత్ గువ్వల శ్రీదేవి, చంద్రశేఖర్,పి తిరుపతి లక్ష్మీ ప్రసన్న, పి శారద నాగరాజు జంటలకు కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో వివాహాల ప్రోత్సాహక పథకం కింద ఒక్కొక్క జంటకు రూ.2 లక్షల 50 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీ లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.


## జిల్లాలో షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డా,,సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు కల్వకుర్తి ఆర్టిసి బస్ స్టాండ్ లో షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ రజిత మాట్లాడుతూ ప్రయాణికులు బస్టాండ్లలో రద్దీ ప్రదేశాలలో బస్సులలో ప్రయాణించే సందర్భంలో జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే షి టీమ్ ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా మహిళలు, బాలికలు, విద్యార్థినిలు బస్టాండ్‌లో, మార్కెట్‌లో, రద్దీ ప్రదేశాలలో వేధింపులకు గురైనట్లయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712657676 లేదా డయల్ 100కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు కాల్‌చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. అదేవిధంగా ఏ ఎస్సై విజయలక్ష్మి మాట్లాడుతూ ఎవరైనా మహిళలకు వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656935 కు లేదా 100 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. షీ టీమ్స్ ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి,ఈవిటిజింగ్, ు-ూాఖీజు ఖజూజూ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య వెంకట స్వామి, పద్మావతి మరియు కానిస్టేబుల్స్ వెంకట్ నాయక్ గోపాల్ తదితరు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తి సంసిద్ధంతో ఏర్పాట్లు చేశాం
## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా శాంతియుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లాల కలెక్టర్లు, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాదు సెక్రటేరియట్ నుండి రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవితో కలిసి జిల్లాల కలెక్టర్లు మునిసిపల్ అధికారులతో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో సమర్థవంతంగా నిర్వర్తించేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిగేలా అధికారులు అవసరమైన ముందస్తు ఏర్పాట్లతో పాటు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీలోని 65 వార్డుల్లో నేడు ఓటర్ల తుది జాబితా విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఈ నెల 16వ తేదీన ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





**ఐజ సూర్య న్యూస్ :** భారతదేశ యువతకు దిశానిర్దేశం చేసి, ప్రపంచ వేదికపై దేశ గౌరవాన్ని చాటిన మహానీయుడు స్వామి వివేకానంద అని బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్. రామచంద్రారెడ్డి కొనియాడారు. వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా సోమవారం అయిజ మండలంలోని సంకాపురం మరియు ఈడుగోనిపల్లి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, దేశాన్ని నడిపించే అసలైన శక్తి యువత అని, వారిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తిని నింపిన ఘనత వివేకానందకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో అమలు చేస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని స్పష్టం చేశారు. నేటి పాలకులు యువతను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. యువతను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమని, జాతి నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. సంకాపురం సర్పంచ్ రాజీవ్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, కంపాటి భగత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ స్వామి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ సీనియర్ నాయకులు వీరయ్య ఆచారి, సిద్ధార్థ, లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, పల్లయ్య యాదవ్, నరసప్ప, ఊరుకుందు, నరసింహులు తదితరులు పాల్గొని వివేకానందుని సేవలను స్మరించుకున్నారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానందుని జీవితం బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం అని బిజె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి సత్య యాదవ్ లు అన్నా రు సోమవారం స్వామి వివే కానంద జయంతి సందర్భం గా నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకా నంద విగ్రహానికి బిజెపి నాయ కులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా రతంగ్ పాండు రెడ్డి సత్యాయదవ్ లు మాట్లాడుతూ ప్రపంచంలో యువశక్తిదే భవి ష్యత్తు అని అలాంటి యువ శక్తిని నిరంతరము మేల్కొల్పే ప్రవచనాలు ఇచ్చిన గొప్ప స్ఫూర్తి ప్రదాత స్వామి వివే కానం దాన్ని అన్నారు. స్వామి వివే కానంద ఆశయాలను ఆచరణలో పెడుతూ యువ కులు ఆయన చూపిన బాట లో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్, జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ ,పట్టణ బిజెపి అధ్యక్షు డు పోషల్ వినోద్, జిల్లా నాయకులు కృష్ణ, మిర్చి వెంకటయ్య, సై దాప్ప, మాజీ కౌన్సిలర్ లు సత్యరఘు పాల్, గోపాల్ యాదవ్, రాఘేంద్ర, నాయకులు అశోక్ భయ్యా, నవలే విజయ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ చౌరస్తా నందు ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు





**ధన్వాడ సూర్యన్యూస్:** భారత యువతకు మార్గదర్శకుడైన స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని ధన్వాడ మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం హిందూ వాహిని ధన్వాడ శాఖ ఆధ్వర్యంలో, శిరిడి సాయి వినాయక సాయి యువజన సంఘాలు, వివేకానంద యువజన సంఘాల నాయకులు, యువకులు, బీజేవైఎం, ఏబీవీపీ, బీజేపీ కార్యకర్తల సమన్వయంతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా శిరిడి సాయి యువజన సంఘం నాయకుడు నరసింహులు మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతను జాగృతం చేసిన మహానుభావుడని, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటిచెప్పిన యోగివర్యుడని వివరించారు. అనంతరం బీజేపీ నాయకులు గోవర్ధన్ గౌడ్, ఉదయభాను మాట్లాడుతూ , స్వామి వివేకానంద జీవితం యువతకు శక్తి, సేవ, స్వాభిమాన బోధనగా నిలిచిందని, ఆయన ఆలోచనలు దేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుంకు ఉమేష్ కుమార్, మకాం సురేందర్, మోనాచారి, రఘు యాదవ్, మనిగిరి శీను, వెంకట రాములు, బాలరాజ్, కథలప్ప, కాశయ్య, నారాయణ, సంద రవి, చక్రి, విష్ణు, కురుమూర్తి, చరణ్, శివ, కళ్యాణ్ తదితర నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు





**మద్దూరు సూర్యన్యూస్:** భారత యువతకు మార్గదర్శకుడైన స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి మండల కేంద్రంలోని నిడ్జింత గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు, అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు , గ్రామంలో యువకులు శివ స్వాములతో పాటు స్వచ్ఛందంగా వచ్చి 40 యూనిట్ల రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం వివేకానంద యువజన సంఘం సమన్వయంతో ఉత్సాహభరితంగా సాగింది. రక్తదాన శిబిరాన్ని, గ్రామంలోని యువకుడు నగేష్ గౌడ్ నారాయణపేట జిల్లా ఆసుపత్రిలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ జిల్లా సూపర్డెంట్ అధికారి సంపత్ కుమార్, డాక్టర్ ఆదిత్య గౌడ్ వారీ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మద్దూరు ఎస్ఐ విజయ్ కుమార్ ను, కొత్తపల్లి ఎంపీడీవో కృష్ణారావు ను ఆహ్వానించారు,వారు మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతను జాగృతం చేసిన మహానుభావుడని, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటీప్పరన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, నర్సింగ్ ఆఫీసర్ మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, వెంకటేష్ , ఇందిరమ్మ ఇళ్ల ఏఈ ప్రశాంతి, అగ్రికల్చర్ ఏఈఓ నరేష్ గ్రామ సర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ సుజాత ఆంజలయ్య మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి,రాఘవరెడ్డి, జీవీ, బాల్ తిరుపతి రెడ్డి,రాజ్,నందు, పవన్ కుమార్ రెడ్డి, శేఖర్ రెడ్డి,రఫీ నవాబ్ గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏబివిపి ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం ఏ బివి పి ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ పాల్గొని 163 వ తన జీవితంలో 68వ సారి రక్తదా నం చేసి రికార్డు సృష్టించారు. నిర్వాహకులు తరపున డాక్టర్ బాలాజీ సింగాడే, జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ,ఓబీసీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ ల చేత సర్టిఫికెట్ను అందుకున్నారు. ఈ సందర్భంగా రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ రక్తదానాన్ని ఒక దానంగా కాకుండా సెల్ఫ్ బ్లడ్ ప్యూరి ఫైయర్ గా భావించి ఎప్పటికప్పుడు కొత్త రక్తం తయారు చేసుకుని అవకాశాన్నీ రక్తదాతలు పొందుతారని పొందుతారని అన్నారు. ఇచ్చిన రక్తాన్ని ఇంకో రోగికి ఎక్కించాలంటే ఆరోగ్యకరమైన అన్ని రకాల పరీక్షలను ఉచితంగా నిర్వ హించి ఆ రిపోర్టులను దాతలకు పంపుతారని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతిసారి మరో 90 రోజుల్లో కొత్తగా దానం చేసిన రక్తం స్థానంలో కొత్తరకం తయా రవుతుందన్నారు. దీనివల్ల మనిషి ఎప్పటికప్పుడు ఆరోగ్యవంతుడగా మిగులుతాడని దాతలు కేవలం త్యాగంతో మాత్రమే కాకుండా స్వార్థంతో కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యవంతుడైన మనిషి రక్తం ఇస్తే 60 ఏళ్ల వయసు వచ్చేవరకు ఏమీ కాదని ఇది తన అనుభవము నేర్పిందని తెలిపారు. ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువకులు గుప్పెడు మంది ముందుకు వస్తే ఈ దేశ భవిష్యత్తును చరిత్రను మార్చివేస్తానని చెప్పిన స్వామి వివేకానందుడు నేతాజీ సుభాష్ చంద్రబో స్తులు ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు యువకులు వారి స్ఫూర్తితో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** భారతదేశ కర్మయోగి,హిందూ మత ఆధ్యాత్మిక రాయబారి, వేదాంత తత్వవేత్త, సామాజిక సంస్కర్త, రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ వ్యవస్థాపకులు, స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని ఎర్ర సత్యం చౌరస్తాలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కొండాపూర్‌లో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ రాఘవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ యాదయ్య,బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు బాలమ్మ,రాఘవేందర్, శ్రీనివాస్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడి స్ఫూర్తితో యువత సంకల్పం, ధైర్యం, సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** దేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొనియాడారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులు, ఉపన్యాసాలు ప్రపంచ నలుమూలల వ్యాపించాయని చెప్పారు. యువత వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రతి యువతలో సంకల్పం, ధైర్యం, సృజనాత్మకతను పెంపొందించడానికి, సానుకూల ఆలోచనలకు ప్రేరణ ఇవ్వడానికి యువజన దినోత్సవం జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. స్వామి వివేకానంద మాటల్లో చెప్పాలంటే, యువత దేశానికి శక్తి, యువత మార్పుకు ప్రేరణ అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా తెలియజేశారు. భారతదేశ భవిష్యత్తు యువతరం వ్యక్తిత్వం, విశ్వాసం, ఆలోచనలతోనే ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 1984లో భారత ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా యువజన సర్వీసు క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా అధికారులు డీఈఓ రమేష్ కుమార్, నర్సింగ్ రావు, చిన్న ఓబులేష్, శ్రీరాములు, అరుణ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** పిన్న వయస్సులో తన సందేశాల ద్వారా స్ఫూర్తి నింపిన మహనీయుడు వివేకానందుడు అని,ఆయన ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వివేకానందుని జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ఆయన పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. దేశ ఔనుత్యాన్ని దేశ నలుమూలల చాటి చెప్పారని.. యువత వివేకానందుని ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస. రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్, పలుస. శంకర్ గౌడ్, నాగన్న యాదవ్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, చిట్యాల. రాము, నందిమల్ల సుబ్బు, శంకర్ తదితరులు ఉన్నారు.

## ఆలూరు గ్రామసభ ఏర్పాటు



**గట్టు సూర్య న్యూస్:** సోమవారం ఆలూరు గ్రామంలో సెక్రటరీ అజీజ్, పి ఎస్ ఓ పాగుంట స్వామి, జిపి రమేష్, సమక్షంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ ఉలిగేపల్లి నర్సింలు, ఉప సర్పంచ్ వాక్కుటోము నరసింహులు, వెంకటేశ్వర్లు, ఫాతిమా, ఆనంద్, ఎలిశమ్మ,సాలె రవి, మల్లమ్మ, ప్రతాప్, స్వాములు, అంజనమ్మ, నాగలక్ష్మి, పద్మమ్మ,మరి గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు ఎంపిటిసి తిమ్మప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ యొక్క గ్రామసభ ముఖ్య ఉద్దేశాలను ప్రసంగిస్తూ నీటి సమస్యను చెట్ల పెంపునకు రోడ్ల మరమ్మతుల కొరకు ఇతర పనులకు గ్రామంలో అంగన్వాడి టీచర్ల కొరతకు ఆశ వర్కర్లను పెంచాలని గ్రామ పెద్దలు సూచించారు మరియు భారతి మాట్లాడుతూ గర్భిణులకు కావలసిన వసతులు ఈ గ్రామంలోని పరిరక్షణలో చూస్తామని చిన్నపిల్లల్లో పోషణ విషయంలో జాగ్రత్త ఉండాలని తెలిపారు, సాలె రవి గ్రామంలో ఉన్నటువంటి పారిశుద్ధ కార్మికులను సకాలంలో మీ పనులను ప్రజలకు సహకారం అందించాలని సూచనలు ఇచ్చారు ఆనంద్ మాట్లాడుతూ ఉపాధి హామీలలో ప్రజలు సంపూర్ణ దినములు వినియోగించుకోవాలని వారికి సకాలంలో డబ్బులు రావడంలేదని వినిపించారు వీటన్నిటిని సర్పంచ్ ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని సెక్రెటరీ తెలియజేస్తూ నా వంతు సహకారం ప్రజలకు అందిస్తానని తెలిపారు.

## యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి



జైశ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో జడ్.పి. హైస్కూల్లో, జనవరి 163వ స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా జై శ్రీ రామ్ సేవా సమితి అధ్యక్షుడు శశి కుమార్ మాట్లడుతూ స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాలు నేటికీ అత్యంత ప్రసిద్ధం అని అన్నారు. యువత తమలోని అంతర్గత శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తితో ముందుకు సాగాలని స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకంగా నిలుస్తాయని స్వామి వివేకానంద జీవితం, ఆయన బోధనలు విద్యార్థులకు నిరంతరం ప్రేరణనిస్తాయని, ఆయన చూపిన బాటలో నడిచినప్పుడే దేశానికి బలమైన, వెలుగైన భవిష్యత్తు ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్, ఈసీ ఆంజనేయులు, సంజీవరెడ్డి, వీరేష్, కొంకతి రాము, రాజేష్, రాంబాబు, విష్ణు ప్రతాప్, గోవిందు, అడవి స్వామి, వినోద్ స్వామి, తిరుమలేష్, రామోజీ, మధు బాబు, శివ స్వాములు,పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానందకు ఘన నివాళులు అర్పించారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తదితరులు కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రియాంకగాంధీ ఎంపీగా పార్లమెంట్ లో కింద ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నారని అన్నారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్గాంధీతో కలిసి ప్రియాంక గాంధీ అనేక సభల్లో పాల్గొని కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడంలో తనవంతు పాత్ర పోషించారని అన్నారు. ఆమె భవిష్యత్తులో మరెన్నో పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చంద్రకుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అజ్మత్అలీ, ఫయాజ్, రాములు యాదవ్, ఫక్రు, బాలస్వామి, ప్రవీణ్, పీర్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

**- చారకొండ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం**

**- ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**







**చారకొండ,సూర్య న్యూస్:** చారకొండ మండల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి , అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని బృందావనం కాలనీలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ ఉమ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ఎంపీ, మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఇంటిగ్రేటేడ్ కార్యాలయాలను త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చారకొండ, వంగూరు, పదర మండలాల్లో ఇంటిగ్రేటేడ్ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో రూ.30 కోట్లతో 5 ఎకరాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అందుకు అవసరమైన భూమిని సమకుర్చాలని తహసీల్దార్ ఉమకు సూచించారు. ఆదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 11 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ప్రియాంకగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కేక్ కట్ చేశారు. కేకు ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ రాజేందర్, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బాలాంగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బాల్ రాజు, మాజీ జడ్పీటీసీ భీముడు నాయక్, సర్పంచులు కామెళ్ళ రామస్వామి, కట్ట సహదేవ్, అమీనా అశోక్ రాథోడ్, రవికుమార్, రమావత్ లక్ష్మీ గోబ్రియ గోపి నాయక్, వద్యవత్ బోడి శివరాం నాయక్, ఉప సర్పంచు కళ్ళు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య , మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, నారాయణ సందీప్ రెడ్డి,వార్డ్ మెంబర్ గోరేటిశివ, మల్లికార్జున్, రామకృష్ణ గౌడ్,జెల్ల సాయిగౌడ్, పగడాల వెంకటయ్య, కుకుడాల శ్రీను, నరసింహ చారి, కార్యాలయ సిబ్బంది మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వేళ ఇళ్లకు భద్రత ముఖ్యం: సీఐ టాటా బాబు పిలుపు




**ఐజ సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగ వేళ సొంత ఊర్లకు వెళ్లే ప్రజలు తమ ఇళ్ల భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టాటా బాబు సూచించారు. సోమవారం అయిజ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాస్ రావుతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పండుగ సెలవుల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున, శాంతినగర్ సర్కిల్ పరిధిలోని మున్సిపాలిటీలు మరియు మండలాల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఇంట్లో నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. ఇంటికి తాళం వేసినప్పుడు అది బయట వ్యక్తులకు నేరుగా కనిపించకుండా ఉండేలా కర్టెన్లను వాడాలని, అలాగే సాధారణ తాళాలకు బదులుగా సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవడం సురక్షితమని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ సిసి కెమెరాలు, హోమ్ సెక్యూరిటీ సిస్టమ్స్ ద్వారా ఎప్పటికప్పుడు మొబైల్ నుంచే ఇంటిని పర్యవేక్షించాలని ఆయన కోరారు. రాత్రి సమయాల్లో లైట్లు వాటంతట అవే వెలిగేలా టైమర్ లైట్లు అమర్చుకోవడం ద్వారా ఇంటిని రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వంటి పనులకు దూరంగా ఉండాలని, కొత్త వ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమ చిరునామా మరియు ఫోన్ నంబర్ను స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని, దీనివల్ల గస్తీ నిర్వహించడం పోలీసులకు సులభమవుతుందని సీఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం



**కల్వకుర్తి సూర్యన్యూస్:** రోజురోజుకు సమాజంలో తగ్గిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 108 గవర్నర్ కల్మీచర్ల రమేష్ కోరారు. సోమవారం సరదాల సంక్రాంతి సందర్భంగా వాసవి వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడంతోపాటు సంక్రాంతి పండుగ ఔన్నత్యాన్ని ప్రజలకు తెలిసేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వనిత క్లబ్ బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి స్థానం ప్రియాంక, రెండవ స్థానం సరిత, మూడవ స్థానం శిరీష సాధించారు. వీరితోపాటు ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి కింద చీరను బహుకరించారు. మొదటి బహుమతిని క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కల్వ హరికృష్ణ అందించగా రెండవ బహుమతిని గవర్నర్ కల్మచర్ల రమేష్, మూడో బహుమతిని డిస్టిక్ పిఆర్ఓ చిగుళ్లపల్లి శ్రీధర్, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్లు అందజేశారు. ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాదం హరీష్, గోవిందు సంతోష్, గోవిందు మౌనిక, స్రవంతి, రమాదేవి, నరసింహులు గుప్తా తదితరులతోపాటు మహిళలు తదితరులు ఉన్నారు.

## మంత్రి చొరవతో బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**కృష్ణ సూర్య న్యూస్ :** రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో సోమవారం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పనులు శనివారం ప్రారంభించారు. ఆనంతరం గ్రామ సర్పంచ్ సోలాపూర్ నాగేష్ ,ఉప సర్పంచ్ రేష్మా , కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్, ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ , కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో పాటు ప్రజలకు , ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడటం దృష్టిలో ఉంచుకుని ముఖ్యంగా త్వరలో జరగబోయే శ్రీ క్షీర లింగేశ్వర స్వామి జాతర పురస్కరించుకొని భక్తులు, ఎలాంటి ఇబ్బందులూ పడకుడదనే ఉద్దేశంతో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో సూమారు రూ 25 లక్షల వ్యయంతో మార్కెట్ యార్డు నుంచి పోలీస్ స్టేషన్ వరకు 310 మీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె సురేష్, కృష్ణమూర్తి, మహేష్, పంచాయతీ కార్యదర్శి నర్సింహులు, వార్డు సభ్యులు, అర్ ఆ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి
### -డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్




**పాలమూరు సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. ప్రభుత్వం జాబు కాలండర్ విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్న రెండు లక్షల ఉద్యోగ హామీ నిలబొట్టుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు యూత్ డిక్లరేషన్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రెండేళ్లలో కేవలం 60 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ యువతకు నాలుగువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామనీ మోసగిస్తే, నేటి ప్రభుత్వం అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. నిరుద్యోగయువత ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తూ ప్రైవేటు కోచింగ్ సెంటర్లలోలక్షలరూపాయలఅప్పులు చేసి చదువుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు, పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీచేయాలని,స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు అందుబాటులో కి తేవాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల నాటికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి ప్రశాంత్, నాయకులు భాను ప్రసాద్, శేఖర్, కేశవ్, తిరుపతి, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహన దారుడికి గాయాలు

**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి బైక్ వెళ్తూ ప్రమాదానికి గురయ్యాడు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు నాగర్ కర్నూల్ నుంచి బైక్ పై వస్తున్న వ్యక్తి అడవి పంది అడ్డు రావడంతో కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు బాధితుని నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధితుడి వివరాలు తెలియ రాలేదు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**మదనపురం సూర్య:** మండలకేంద్రంలోని గ్రంథలయం ఆవరణలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతివేడుకలను ఘనంగా పూలమాలలతో సత్కరించి జరుపుకోవడం జరిగింది, ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద ఒక వ్యక్తి కాదు మహాశక్తి ఆయన చూపిన మార్గం దేశానికి దిక్సూచి నేటి తరమ యువత వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక మార్పు కోసం నడుం బిగించారన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆ యుగపురుషుని మృతికి నివాళులర్పిస్తున్నామని అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## కోడి పందాలు... పేకాట.. చైనా మాంజల పై నిషేధం
### - సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పబ్బతి రమేష్



**నర్వ సూర్య న్యూస్:** సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందాలు పేకాట చైనా మాంజాలపై నిషేధం విధించడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు. చైనా మంజ వాడకం కారణంగా జరిగిన ప్రమాద ఘటనలు ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పిల్లలు తీవ్ర గాయాలకు గురయ్యే ప్రమాదం ఉంది అని ఎస్సై పబ్బతి రమేష్ తెలిపారు. మీ భద్రత -- మా బాధ్యత. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. నర్వ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పబ్బతి రమేష్.

# పద్మశాలి భవనంలో ముగ్గుల పోటీలు



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పద్మశాలీ మహిళా సంఘం ఓ మార్కండేయ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో 39 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేయగా మొదటి బహుమతిగా 5 వేలు మాకం సరిత, రెండో బహుమతిగా 3 వేలు మేకలనందిని, మూడో బహుమతిగా 2 వేలు మస్న సంధ్యా రాణి గెలుచుకోవడం జరిగింది. ఈ బహుమతులన్ని పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు అందజేశారు, అదేవిధంగా పద్మశాలి భవన్ ముందు పాలు పొంగించి కల్వకుర్తి ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల రాజేందర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మరిన్ని నిత్య నూతనంగా పద్మశాలీల ఐక్యత కోసం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాకం రమేష్, కోశాధికారి గంజి హరిప్రసాద్, మహిళా సంఘం అధ్యక్షురాలు మేకల రేణుక ప్రధాన కార్యదర్శి బోడపావని కోశాధికారి మాకం సరిత, కన్వీనర్ ఇమ్మడి శ్రీను కుల పెద్దలు నారాయణ పున్న సురేష్, బోడ నరసింహ, నారని శ్రీను, చెరుపల్లి నరసింహ, క్యామ వెంకటేశ్వర్లు, మల్లేష్, మహిళలు తదితరులు ఉన్నారు.

# వివేకానందుని స్ఫూర్తితో ఒకే రోజు రెండు పురస్కారాలు
### - అవార్డు గ్రహీత విటలాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు : మధు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** సమాజహితం కోరి ముందుకు సాగితే మందలో ఒకరిగా కాదు,వందలో ఒకడిగా సాగాలి అన్న వివేకానందుని మాటల స్ఫూర్తితో సమాజం కోసం తనవంతుగా గ్రామాభివృద్ధికి, యువతకు మార్గనిర్దేశనం చేస్తూ, సామాజిక అంశాలపైన కూడా అవగాహన కల్పించేందుకు జనవిజ్ఞాన వేదిక మరియు భూమిక ఉమెన్స్ కలెక్టివ్ వారి సహకారంతో బాల్య వివాహాల నిర్మూలన,జోగిని వ్యవస్థ రూపుమాపాలని వివిధ కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థులకు ప్రేరణ తరగతులు, సైన్స్ టాలెంట్ టెస్టులు నిర్వహించడం,అంతేకాకుండా గ్రామాలలో మూఢ విశ్వాసాలను తొలగించుటకు మ్యాజిక్ (ఇంద్రజాలం) కార్ దాతలు సహకారంతో అటు ఉపాధ్యాయునిగా మరియు సామాజిక కార్యకర్తగా తన వంతు సహకారం అందిస్తున్న మధు మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామ వాస్తవ్యులు. మధుకు జాతీయ తెలుగు సారస్వత పరిషత్ మరియు ఆదిలీల ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులోని చిక్కడపల్లిలోని త్యాగరాజ గానసభలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద స్ఫూర్తి పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ సముద్రాల వేణుగోపాల్, తెలంగాణ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, ల్యాండ్ ఎక్విజేషన్ అథారిటీ ఫర్ తెలంగాణ ప్రైసెండింగ్ అధికారి టి నర్సిరెడ్డి, పంచశీల విద్యాసంస్థల అధిపతి శ్రీనివాసు రెడ్డి,గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆదిరెడ్డిల చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రం బహుకరించి సన్మానించారు.అలాగే రవీంద్ర భారతి లో జరిగిన యువకవి స్ఫూర్తి పురస్కారం తెలంగాణ సాహితి అకాడమీ చైర్మన్ బాలాచారి,తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్, కుసుమ ధర్మ కళాపీఠం అధ్యక్షులు రాధా కుసుమ, సాహితి విమర్శకులు మనోహర్ రెడ్డి ల చేతుల మీదుగా జ్ఞాపిక,సన్మాన పత్రం పొందడం జరిగింది. పురస్కార గ్రహీతకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలుపుతూ అవార్డు పొందడం గ్రామానికి వన్నె తేవడమని సర్పంచ్ హన్మంతు,గ్రామ పెద్దలు ,తాజా,మాజీ రాజకీయనాయకులు, సహచరులు, విద్యావేత్తలు అభినందనలు తెలిపారు.

## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ





**చారకొండ, సూర్య న్యూస్:** చారకొండ మండల కేంద్రంలోని భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట లు కలిసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకునే సంకల్పంతో ఉండాలని ఆయన అన్నారు. నాయకత్వ లక్షణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండలాధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకలి గణేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ గోరేటి శివ, గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, సాయి, కంది కంటి కిరణ్, పట్నం హరికృష్ణ, సైదులు, ఆంజనేయులు, క్రీడాకారులు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## 17న మహబూబ్ నగర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన
### - ఏర్పాట్ల పై సమీక్షించిన రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఈ నెల 17వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాకు విచ్చేసి, సుమారు 1200 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయ నున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక,.సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఐఐఐటి (×××) కళాశాల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, శాశ్వత తాగునీటి సరఫరా, ఎంవిఎస్ కళాశాల భవన నిర్మాణం వంటి అత్యంత కీలక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమాలు మహబూబ్‌నగర్ జిల్లా విద్యా, మౌలిక వసతుల అభివృద్ధికి మైలురాయిగా నిలవనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లు, భద్రతా చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, , జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదని, సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లు, రహదారుల అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుధ్య చర్యలు, భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనతో మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. సీఎం పర్యటనను విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు సమర్పించగా, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. సమావేశం అనంతరం, ఐఐఐటి కళాశాల నిర్మాణం చేపట్టనున్న చిట్టబోయినపల్లి ప్రాంతాన్ని, అలాగే ముఖ్యమంత్రి సభ నిర్వహించనున్న ఎంవిఎస్ కళాశాల ప్రాంగణాన్ని ఎమ్మెల్యేలు, అధికారులు కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఆర్.డి. ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం
### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్



**మిడ్జిల్ సూర్యన్యూస్:** వివేకానందని జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్ అన్నారు. స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద లో ఉన్న గొప్ప మేధాశక్తి, క్రమశిక్షణను ఆధ్యాత్మికతను అలవర్చుకొని జీవిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, నాయకులు శేఖర్, ఆంజనేయులు, దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దేవేందర్, వెంకటయ్య, నవీన్, రాజు నాయక్, కావలి నరేష్, రంగారెడ్డి, నారాయణ, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు, జూరాల గద్వాల తారు రోడ్డుపై రాకపోకలు నిలుపుదల




**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం జూరాల గ్రామంలోని కృష్ణా నదిలో ఇటీవల నిర్మించిన తారు రోడ్డుపై రాకపోకలు నిలుపుదల చేసినట్లు ఆత్మకూరు ఎస్సై జయన్న తెలిపారు. లోయర్ జూరాల జెన్కో ప్రాజెక్టు నుండి నీటిని వదిలినందున ,నీరు రావడంతో తాత్కాలికంగా రాకపోకలు నిలుపుదల చేసినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## వార్డుల వారిగా ఓటర్ జాబితా విడుదల



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో వార్డుల వారిగా ఓటరు జాబితా విడుదల చేసినట్లు మునిసిపల్ కమిషనర్ శశిధర్ తెలిపారు. మున్సిపాలిటీలో మొత్తం వార్డుల 10 వార్డుల ఫోటోతో కూడిన జాబితా కార్యాలయంలో ప్రచురించి అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. వార్డులలో కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోలింగ్ బూత్ లు20 ,పురుషులు 5,599 స్త్రీలు 5,981, మొత్తం ఓటర్లు 11,579 ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## జేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్



**చారకొండ, సూర్య న్యూస్:** చారకొండ మండల పరిధిలోని జేపల్లి గ్రామంలో జేపల్లి సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్,దోస్తి ఫౌండేషన్ చైర్మన్ వంకేశ్వరం రమేష్ తో కలిసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ మాధవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహమ్మద్ సిరాజ్, వార్డ్ మెంబర్స్ భాష, భాస్కర్, గోపాల్, మాజీ వార్డ్ సభ్యులు పాండు, జైపాల్ మరియు గ్రామస్తులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులు మాస్టర్లు భోగి మంటలు



**గోపాల్పేట సూర్య :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో కరాటే విద్యార్థులు మాస్టర్లు భోగి మంటలు వేశారు సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ పవన్ కుమార్ యాదవ్ డి రాజు జై నిఖిల్ యాదవ్ విక్టరీ చోటా ఖాన్ కరెక్ట్ ఫౌండర్ ఆర్ సురేందర్ తదితరులు ఉన్నారు.

## 28 నుండి మన్నెంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు
### - ఏర్పాటను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించిన అదనపు కలెక్టర్



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** ఈనెల 28 నుండి మార్చి 5 వరకు నిర్వహించనున్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన తాగునీరు, శానిటేషన్, టాయిలెట్లు ,బందోబస్తు రద్దీ నియంత్రణ వంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా స్వామివారి దర్శనం సులభంగా అయ్యేలా చూడాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రహ్మోత్సవాల నిర్వాణకు వివిధ కమిటీలను ఏర్పాటు చేయటం, అలాగే వివిధ శాఖల అధికారులకు అప్పగించిన విధులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ముఖ్య శాఖల అధికారులతో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ ఏర్పాటు చేసి ప్రతి శాఖ నుండి ఒక అధికారిని నియమించి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాలు భాగంగా ముఖ్యమైన ఘట్టమైన ఫిబ్రవరి 1 న స్వామి వారి గరుడ వాహన సేవ, రాత్రి రథోత్సవం ఉంటాయని ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అలాగే ఇతర రద్దీ రోజులలో సైతం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపాలని ,కొండ పైకి మినీ బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ తరఫున కొండపైన, కొండ దిగువన అలివేలు మంగతాయారు దేవాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపు లు, డాక్టర్లు, మందులు ఏర్పాటు చేయాలని, ట్రాన్స్కో ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, జనరేటర్ ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ ద్వారా కొండపైన, దిగువన అవసరమైన అగ్నిమాపక సాధనాలతో సిద్ధంగా ఉండాలని, జాతర సందర్భంగా దేవాలయం చుట్టూ పక్కల మద్యపానాన్ని నిషేధించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి ద్వారా అవసరమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామీణ నీటి సరఫరా శాఖ భక్తులకు అవసరమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, సూచించారు .శానిటేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పారిశుధ్య సమస్య తలచకుండా చూడాలని డిపిఓ ను ఆదేశించారు. ముఖ్యమైన రద్దీ రోజుల్లో కోనేరు వద్ద స్విమ్మర్ లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను సవ్యంగా నిర్వహించేందుకు శాంతిభద్రత కమిటీ, ఫెస్టివల్ కమిటీ, వాటర్ ,శానిటేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ ,మానిటరింగ్ వంటి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన్యంకొండ బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సమావేశంలో మన్యం కొండ దేవాలయ కమిటీ వంశ పారంపర్య ధర్మ కర్త అలహారి మధుసూదన్,సహాయ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి జి. శ్రీనివాస రాజు,అదనపు ఎస్.పి. ఎన్.బి రత్నం,జడ్.పి.సి.ఈ.ఓ వెంకటరెడ్డి,ఆర్.డి.ఓ నవీన్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** ప్రజాప్రతినిధులతో సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో పాటు మహబూబ్‌నగర్, దేవరకద్ర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి,జి.మధు సూదన్ రెడ్డి,నూతనంగా ఎన్నికైన సర్పంచులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అధికారులూ, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం వల్ల ఏ అభివృద్ధి పని నిలిచిపోకూడదని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వివిధ అభివృద్ధి పథకాల కింద కేటాయిస్తున్న నిధులపై ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం అందడం లేదని, అన్నారు దీనిపై స్పందించిన డీఆర్‌డీఏ అధికారులు, స్వచ్ఛ భారత్ పథకం కింద 233 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు లభించాయని, ఒక్కో మరుగుదొడికి రూ.52,000 చొప్పున నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే విద్యా శాఖ అధికారులు మరుగుదొడ్లు లేని 139 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించామని, ఒక్కో యూనిట్‌కు రూ.2 లక్షల చొప్పున నిధులు మంజూరు అయినాయని, త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కూడా అధికారులతో ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. గృహ నిర్మాణం, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ప్రభుత్వ భవనాల నిర్మాణం, సి సి రోడ్డులు , పాఠశాలల అభివృద్ధి వంటి పనులకు సంబంధించిన ఫైళ్లను వేగంగా క్లియర్ చేయాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి నిరంతర ఫాలోఅప్ చేయాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిల్లో సీసీ రోడ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ గోడలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర అభివృద్ధి పనులకు ఎంపీడీవోల ద్వారా ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సూచించారు. ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని వారు హామీ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచులకు గ్రామ మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. ఈ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి
### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కోసం ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ సీ ఎస్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, ఆర్డిఓ రామచందర్, మున్సిపల్ కమిషనర్లు గోల్కొండ నర్సయ్య మక్తల్ కమిషనర్ శ్రీ రాములు,నాగ రాజు, శ్రీ రాములు, శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తత్వవేత్త వివేకానందుడు : రేచింతల సర్పంచ్, ప్రశాంతి కిరణ్



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** తత్వవేత్త స్వామి వివేకానందుడు అని ఆత్మకూరు మండలం రేచింతల సర్పంచి ప్రశాంతి కిరణ్ అన్నారు. సోమవారం వివేకానంద జయంతి సందర్భంగా గ్రామంలో జయంతి వేడుకలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ వివేకానందుడు ప్రపంచంలో పేరుగాంచిన వాడిగా గుర్తించారని తెలిపారు. ఆయన సూచించిన సూక్తులు అమోఘమని వాటిని ఆచరించాలని సూచించారు. చికాగో నగరంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగం ప్రపంచ మేధావులను కలచి వేసిందని ఆయన తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 23వ వార్డ్ కార్పొరేటర్ బీజేపీ కైవసం చేసుకోవాలి : ఎంపీ డికే అరుణ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** సోమవారం మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మర్లు శాంతినగర్ కాలనీ వీధి నెంబర్ 1, బ్రైట్ స్కూల్ చౌరస్తా దగ్గర భారతీయ జనతాపార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీ.కే.అరుణ పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు.ఎంపీ అరుణ మాట్లాడుతూ 23వ వార్డ్ కార్పొరేటర్‌గా బీజేపీ అనభ్యర్థిని భారీ మెజారిటితో గెలిపించాలని అన్నారు. కార్పొరేషన్ వార్డు పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి,డా మెట్టుకాడి శ్యాంసుందర్, గంగ వీరన్న ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి స్పోక్ పర్సన్ మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజు, వీర బ్రహ్మాచారి, పడాకుల బాల్ రాజ్, పాండ్ రంగా రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, 48 వ వార్డ్ లక్ష్మీ నారాయణ చారి, పార్టీ అభిమానులు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర సూర్య న్యూస్ :** నిజాన్ని నిర్భయంగా రాసే సూర్య తెలుగు దినప త్రిక క్యాలెండర్ ను దేవరకద్ర నియోజ కవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూ దన్ రెడ్డి. సోమవారం నాడు ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను విలికి తీసేదే దినపత్రిక అని. సమాజంలో జర్నలిస్టు పాత్ర చాలా కీలకమైనదని. జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం.. ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి : ఎమ్మెల్యే విజయుడు



**సూర్య ఉండవెల్లి న్యూస్:** ప్రజల ఆరోగ్యంగానే మహాభాగ్యమని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి. స్థానిక ఎమ్మెల్యే విజయుడు అన్నారు. సోమవారం అలంపూర్ చౌరస్తాలోని ఐరా ప్రైవేటు ఆస్పటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ నడిగడ్డలో వైద్యం అందక సౌకర్యం లేక ఇతర రాష్ట్రాలపై ఆధార పడవలసిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. చౌరస్తాలో ఆస్పత్రి ఏర్పాటుతో పిల్లలకు పెద్దలకు గర్భిణీలకు తదితర వంటి వైద్య సౌకర్యాలు చేసేందుకు. డాక్టర్ పి అమీర్ ప్రత్యేకంగా అభినందించారు. రోగులకు ఇబ్బందులు తక్కువ ఫీజుతో ఎక్కువ సర్వీసు చేసే విధంగా అన్ని సౌకర్యాలు వసతులు ఈ ఆస్పత్రిలో ఏర్పాటు చేసినట్లు వారు డాక్టరు పి అమీర్ తెలిపారు. స్త్రీలకు ప్రత్యేకంగా వైద్యులు ఉన్నట్లు నియోజవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామీణ ప్రాంతాలను ప్రజలందరూ ఈ ఆస్పత్రి ద్వారా వైద్య సేవలు పొందవలెనని వారు కోరారు. అనంతరం ముందు స్థానిక ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాం రెడ్డికి ఎమ్మెల్యే విజయనికి పూల మల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని వైద్య సేవలను పరికరాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సుజాత బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు స్థానికులు రోగులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిని జిల్లా చేయాలి : బీజేపీ నేత తల్లోజు ఆచారి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తిని జిల్లా చేయాలని బీజేపీ నేత తల్లోజు ఆచారి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్వపు కల్వకుర్తి సమితి, ఆమనగల్లు సమితి, వెల్దండ,మాడుగుల,కడ్తాల్, తలకొండపల్లి, కేశంపేట ,మిడ్జిలు, ఊరుకొండపేట, వంగూరు, చారకొండ, డిండి, కొత్తగా ఇర్విన్, గట్టిప్పల్లపల్లి, రఘుపతిపేట, వెల్జాల, ముద్విన్, మండలాలను ఏర్పాటు చేసి,అచ్చంపేట నియోజకవర్గాన్ని కలుపుతూ, కల్వకుర్తి జిల్లాను ఏర్పాటు చేయాలని బిజెపి నేత మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. ఈప్రాంత వాసి ఎనుమల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందున కల్వకుర్తి ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినటువంటి కల్వకుర్తి జిల్లాను దివంగత ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి లేదా పుట్టపాగ మహేంద్ర నాథ్ పేర్లతో జిల్లాను ఏర్పాటు చేయాలని జిల్లాగా ఏర్పడితే కల్వకుర్తికి మెడికల్ కళాశాల వస్తుందన్నారు, ఆకళాశాలకు దివంగత యడ్మ కిష్టారెడ్డి పేరు పెట్టాలని, రేవంత్ రెడ్డి రాజకీయ గురువు గోపాల్ రెడ్డి పేరుతో మెమోరియల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు, అలాగే ఆమనగల్లుకు ఆర్డీవో కార్యాలయం,రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేసి, ఆర్టీవో కల్వకుర్తికి కలపాలని సూచించారు, ఈనెల జనవరి 16న దివంగత సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా కల్వకుర్తి జిల్లాను ప్రకటించాలన్నారు, సంక్రాంతి పండుగకు ఈ ప్రాంత ప్రజలకు జిల్లాను బహుమతిగా అందించాలని, దానికి రిటర్న్ గిఫ్ట్ గా బిజెపి పార్టీ తరఫున కల్వకుర్తి ఆమనగల్లు మున్సిపాలిటీల నుండి రాబోయే స్థానిక మున్సిపాలిటీ ఎలక్షన్లలో పోటీ నుంచి స్వచ్ఛందంగా తప్పుకుంటామన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బిజెపి నాయకులతో కలిసి ఆచారి నివాళులు అర్పించారు,ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ యేన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, సీనియర్ నాయకులు సూర్యకృష్ణ గౌడ్,నరేడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర్ల రవి గౌడ్,బాలస్వామి,పెద్దారి విజయ్,అభిలాష్ రెడ్డి,వాగుల్ దాస్ నరేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,అభి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, కార్యదర్శి వెంకటేష్ యాదవ్,కోశాధికారి లక్ష్మీనరసింహ, కాళిదాస్ చారి,పుట్ట చంద్రశేఖర్, దామర్ల శేఖర్,డేరంగుల శివ,దేవర్ల మహేష్, తోడేటి అరవింద్ రెడ్డి, మాకం శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల భాగస్వామ్యం అవసరం

- ఎంపీ డాక్టర్ మల్లు రవి
- గత సంవత్సరం 5241 మందికి 502 కోట్ల రూపాయల రుణాల మంజూరు చేసిన బ్యాంకర్లను అభినందించిన ఎంపీ మల్లు రవి



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఆర్థి క ప్రగతితో పాటుప్రజలసంక్షేమాన్నిసాధించాలంటే బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో అవసరమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. పేదప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే చిన్న పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించాలని ఆయన సూచించారు. ఉపాధి అవకాశాల పెంపుతో పాటు స్వయం ఉపాధి దిశగా ప్రజలను ముందుకు నడిపించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలన్నారు. సోమవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విశ్వకర్మ యోజన, పీఎంఈజీపీ, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, గ్రామీణ బ్యాంకింగ్ సేవల అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఆర్థిక ప్రగతి, ప్రజల సంక్షేమానికి బ్యాంకర్ల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. పేదప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే చిన్న పరిశ్రమల స్థాపనకు బ్యాంకులు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా బ్యాంకర్లు చురుకైన పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా స్వయం ఉపాధి, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి రుణాల మంజూరులో వేగం పెంచాలని కోరారు. గత సంవత్సరం 5241 మంది లబ్ధిదారులకు 502 కోట్లు రూపాయల రుణాలు ఇవ్వడం పై బ్యాంకర్లను ఎంపీ మల్లు రవి అభినందించారు. పిఎంఈజిపి ద్వారా జిల్లాలో 63 యూనిట్లలకు 184.06 కోట్ల రూపాయలు రుణాలు విడుదల చేశారని, ఇదేవిధంగా రానున్న సంవత్సరాలలో కూడా ప్రజలకు మరింత ఎక్కువ మొత్తంలో రుణాలు అందజేసిన బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి చొరవతో ప్రజలకు అవగాహన కల్పించి బ్యాంకర్లుతో అనేక పర్యాయాలు సమావేశంలో నిర్వహించి అత్యధికంగా రుణాలు అందిన కృషి చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ కొనియాడారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవల్లో భద్రత, ప్రజలకు అవగాహన కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక రకాల పథకాలను అమలు చేస్తుందని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బ్యాంకర్లు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంక్రాంతి ఉత్సవం



**రాజోలి న్యూస్:** రాజోలి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అడివేశ్వర స్వామి దేవాలయంలో సంక్రాంతి ఉత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందిఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే తెలుగువారికి పెద్ద పండుగ. ఇది మూడు రోజులు జరుపుకుంటారు – భోగి, సంక్రాంతి, కనుమ. సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు, ఇది ఉత్తరాయణం ప్రారంభాన్ని సూచిస్తుంది. సంక్రాంతి పండుగకు ముందు రోజు భోగి మంటలు వేస్తారు, ఇది పాత వస్తువులను వదిలించుకోవడానికి మరియు కొత్త ప్రారంభాలకు సిద్ధం కావడానికి ఒక మార్గం. సంక్రాంతి రోజున, ప్రజలు కొత్త బట్టలు ధరించి, పిండి వంటలు చేసుకుంటారు. కనుమ రోజున, పశువులను పూజిస్తారు మరియు వాటికి ఇష్టమైన ఆహారాన్ని ఇస్తారు. సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా వివిధ పేర్లతో జరుపుకుంటారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757